# అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే



→ అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే

→ పూలే 200వ జయంతి ఉత్సవ వేడుకలో జేసీ డా. నిధి మీనా

6 పేజీలో...



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 12-04-2026 పేజీలు : 16

జకోరా--చందూర్--చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తుదిదశకు

## ఖరీఫ్‌కు ముందే నీటి సరఫరా

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నిజామాబాద్, ఏప్రిల్ 11 :( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ జిల్లా రైతులకు భారీ ఊతమిచ్చే జకోరా, చందూర్, చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం తుదిదశకు చేరుకుంది. ఈ పథకాన్ని త్వరలో ప్రారంభించి ఖరీఫ్ సీజన్‌కు ముందే సాగునీరు అందించనున్నట్లు మంత్రి చీ. ఖ్ఖుఎ ఖబమ్ఖుతీ =వంఎఎ తెలిపారు. రూ.106.04 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా వర్ని, చందూర్, మోస్రా మండలాల్లోని 7,975 ఎకరాలకు సాగునీరు అందనుంది. ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గ రైతులకు ఈ

11 పేజీలో...

## అరివ్-అలీవ్2026 కార్యక్రమాలను జయప్రదం చేయాలి

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

11 పేజీలో...

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

- బహదూర్ పల్లిలో దగ్ధమైన ఎస్.వి.ఎన్ ఈవెంట్స్ గోదాం పరిశీలన

కన్నీటిపర్యంతమైన యజమాని.. ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ ఎల్పీ విప్

4 పేజీలో...



# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు

## - కండ్లకోయలో నిర్వహణ



మేడ్చల్, ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ నియంత్రణ మరియు నియంత్రణ పటిష్టత దినోత్సవం' సందర్భంగా కండ్లకోయలోని సి.ఎం.ఆర్ ఫార్మసీ కళాశాలలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు, ర్యాలీ శనివారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల ముగింపుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సి. ఉమ గౌరి యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించాలని సూచించారు. సైబరాబాద్ నార్కోటిక్స్ డీఎస్పీ పి. భిక్షపతి రావు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువతను అప్రమత్తం చేశారు. సి.ఎం.ఆర్ గ్రూప్ చైర్మన్ సి.హెచ్. గోపాల్ రెడ్డి ఔషధాల దుర్వినియోగంపై అవగాహన అవసరమని పేర్కొనగా, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ శర్మ మందుల విక్రయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. లక్ష్మీ నారాయణ డ్రగ్స్ నియంత్రణ చర్యలు, ఞ= కోడ్ వెరిఫికేషన్, ఫిర్యాదు వ్యవస్థపై వివరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్టులు, కెమిస్టులు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# రాష్ట్రంలో కాంగ్రెస్ ది అరాచక పాలన

- బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

- నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్యవర్గం, ప్రజాప్రతినిధులకు సన్మానం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బలంగా నిలిచిందని, అందుకే అత్యధికంగా సర్పంచ్‌లు, మున్సిపల్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం బొంగ్లూరులోని ప్రమిద గార్డెన్‌లో నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ నూతన ప్రజాప్రతినిధులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న స్థానిక నాయకత్వాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇబ్రహీంపట్నం నాయకులు ప్రజల కోసం కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అన్ని విభాగాల్లో విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వెనుకబడిందని ఆరోపించారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ ప్రైవేటుపరంగా మార్చే

5 పేజీలో...

# చిరుతపులిని బందించేందుకు బోన్లు ఏర్పాటు చేయాలి



-అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన

-నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు

గద్వాల ఏప్రిల్ 11( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో గత 3 నెలల క్రితం గ్రామ శివారులోని దాదాపు 10 మూగ జీవాలు చిరుతపులి దాడిలో మృతి చెందాయని దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని,వెంటనే గ్రామస్తులకు రక్షణ కల్పించాలని నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు తిమ్మప్ప, తిమ్మప్ప నాయక్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వేజ్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు.

ఏప్రిల్ 9న నేతివానిపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు చిరుత పులి సంచరిస్తున్న ప్రదేశంలో సీసీ కెమెరాలు అమర్చగా లేగ దూడపై దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ పుటేజీలో రికార్డు అయ్యాయని,మళ్ళీ ఏప్రిల్ 10 న రాత్రి 10గంటల సమయంలో గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిందని దీంతో ఒక గొర్రె చిరుత దాడిలో మృతి చెందిందని,దీంతో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని తెలిపారు.

అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చిరుతపులిని బోనులో బంధించి, ఆయా గ్రామ ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.చిరుత దాడిలో మృతి చెందిన జీవాలకు ప్రభుత్వం పరంగా నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలని కోరారు.

ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అటవీశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే 199 జయంతి వేడుకలు..

చిలుకూరు ఏప్రిల్ 11:( విజన్ ఆంధ్ర ) : చిలుకూరు మండల కేంద్రంలో బాపూజీ శాఖ గ్రంథాలయం, దొడ్డ నర్సయ్య భవన్ ల లో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పిల్లుట్ల కనకయ్యలు మాట్లాడుతూ సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహిళల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు మనకు ఎప్పటికీ ఆదర్శమని ఆయన చూపించిన బాటలో నడవడం మనందరి సామాజిక బాధ్యతని అన్నారు."విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికతను కోల్పోతాడు నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు" అని ఆయన చేసిన బోధనలు ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకటయ్య, కైలాసపు ఏడుకొండలు, ఎస్ కే సాహెబ్ అలీ,బాల బోయిన రాంబాబు, మల్లెపంగు అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి

అలంపూర్ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల, పట్టణ అధ్యక్షులు గోపాలకృష్ణ నర్సింలు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంస్కర్త, విద్యావేత్త, సమానత్వ సాధకుడు, ఆయన 1827లో మహారాష్ట్రలో జన్మించారు. సమాజంలో ఉన్న కులవ్యవస్థ, అసమానతలు, అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలను తొలగించడానికి జీవితాంతం పోరాటం చేశారు. ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి, మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే కూడా విద్యా రంగంలో ప్రముఖ పాత్ర పోషించారు.

జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. ఆయన ఆలోచనలు భారతదేశంలో సామాజిక మార్పులకు గొప్ప ప్రేరణగా నిలిచాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, జ్యోతిబా పూలే సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పనిచేసిన మహానుభావుడు అని అన్నారు.

ఈ కార్యక్రమం లో అయిజ పట్టణం బీజేపీ అధ్యక్షులు నర్సింహా, నాయకులు లక్ష్మణ్ గౌడ్, పులికల్ రాజశేఖర్, అయిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో జై భీమ్ అంబేద్కర్ సాంగ్ విడుదల

బెల్లంపల్లి, ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణానికి చెందిన కళాకారుడు జంజిరాల దినేష్ కుమార్ రచించి, ఆలపించిన జై భీమ్ అంబేద్కర్ సాంగ్ 2026ను ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా హనుమాండ్ల మధుకర్, రాకం సంతోష్ పాల్గొని సాంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బిగ్ బాస్ ఫేమ్ సంగీత దర్శకుడు బోలే షావలి పర్యవేక్షణలో రూపొందిన ఈ పాటను దప్పు మహేందర్ ఆఫీసియల్ యూట్యూబ్ ఛానల్‌లో విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఆలోచనలు అవసరం: బురాన్ ప్రభాకర్

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని అనుసరించి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ అన్నారు. పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులవివక్ష నిర్మూలనకు, సామాజిక న్యాయం సాధనకు పూలే చేసిన సేవలు అపూర్వమని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన ఉద్యమాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటి మహనీయుల త్యాగాలు ప్రస్తుత యువతకు ప్రేరణగా నిలవాలని, వారి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు మాచన్ పల్లి రామస్వామి, ఆలిండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు కడమంచి ఆనంద్, మల్లేష్, అంబేద్కర్ సంఘం సభ్యులు సున్నపు రమేష్, రవీందర్, సామెల్, షరీఫ్, లక్ష్మీనారాయణ, నాయకులు ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలి...

## మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్..

బోధన్, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మిమోసపోవద్దని బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ సూచించారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బి.బోధన్ ఆధ్వర్యములో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు చీల శంకర్ చేతుల మీదుగా వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మాజీ సీడీసీ అధ్యక్షులు పోతారెడ్డి, సంఘ మాజీ అధ్యక్షులు ఉద్మీర్ లక్ష్మణ్, బండారు పల్లి సర్పంచ్ కాడే సాయిలు, మావంది ఖుర్దా సర్పంచ్ శ్రీరామ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బండారి సంజీవ్, వార్డు కౌన్సిలర్లు రవి, దాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాషా, నాగేశ్వర్ రావు, కర్నె భూమన్న, సంజీవ్ రెడ్డి, నాగభూషణం, బోధన్ క్లస్టర్ ఏఈవో శ్యామల, సంఘ కార్యదర్శి ఉమాకాంత్ దేశ్ ముఖ్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు



గూడూరు ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ):ఈరోజు గూడూరు మండలంలో గూడూరు పట్టణ కేంద్రంలో గౌడ యువకులంతా కలిసి నూతన కమిటీని ఏర్పాటు లో భాగంగా గూడూరు పట్టణ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు, తండ హరీష్ అధ్యక్షులుగా కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు పానుగంటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి అజయ్, కార్యదర్శులుగా బత్తిని శంకర్ గౌడ్, సమ్మెట చాణిక్య, కోల రంజిత్

కోశాధికారిగా పూజారి సందీప్ కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ రాజు భీమగాని వేణు బుర్ర అజయ్ పుల్లూరి భాస్కర్, సమ్మెట రఘు కప్పల వంశీకృష్ణ,ఊడుగుల మురళి, బుర్ర రాజు ,మెరుగు నరేష్ వడ్లకొండ రాము, బాలకృష్ణ నలమాస సుధాకర్ ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గౌడ పెద్దమనుషులు మెరుగు మల్లయ్య సమ్మెట సాంబయ్య పానుగంటి వీరస్వామి సమ్మెట సుధాకర్, పొన్నం వెంకన్న బాలగోని శ్రీధర్ తదితరులు హాజరై వీరిని అభినందించారు

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు...

బోధన్, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆయన జయంతి పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య కోసం బా పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా విద్యా రంగంలో పూలే చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్, సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు అధికారులు,

# పేదలకు అండగా హన్మంత్ రెడ్డి:

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నియోజకవర్గ పేద ప్రజలకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అండగా నిలిచారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 2.84 లక్షల విలువైన చెక్కులను శనివారం బాచుపల్లి కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారుల వివరాలు చింతల్ వాసులు: లక్ష్మమ్మ (రూ. 60 వేలు), సుస్మిత రెడ్డి (రూ. 60 వేలు), నాగరాజు (రూ. 60 వేలు)

కూకట్‌పల్లి: గోంగుల రాజు (రూ. 56,500) బాచుపల్లి: సునీత రాణి (రూ. 47,500). ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అనారోగ్య బాధితులు సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఆధునిక ల్యాబ్ ప్రారంభం



బెల్లంపల్లి, ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన ఆధునిక ల్యాబ్, తరగతి గదులను శనివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభిం చారు. రూ.2.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలకంగా మారనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ విద్యార్థులకు పట్టణ స్థాయి సదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. ఆధునిక పరికరాలతో ఏర్పాటైన ల్యాబ్ విద్యార్థుల్లో ప్రాయోగిక జ్ఞానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించిన తరగతి గదులు విద్యార్థులకు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని కల్పిస్తాయని తెలిపారు. ఏడాది నర క్రితం భూమిపూజ చేసిన ఈ భవనం తక్కువ కాలంలోనే పూర్తి కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డిఇఓ, ప్రిన్సిపాల్, అధికారులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్,సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సామాజిక సంస్కర్తకు నివాళులు**

**విద్యా విప్లవానికి పూలే సేవలు గుర్తుచేసిన నాయకులు**

**ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం విజయవంతం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 ఏప్రిల్ 2026: కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్--పూలే జ్ఞాన గ్రంథాలయం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలు సుధాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా, భారతదేశంలో విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడిగా గుర్తింపుపొందారని అన్నారు. అనగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో చెన్నకేశవులు, అడ్వకేట్ మధుసూధన్, వెంకటేశ్వర్లు, పరమేశ్వర్ గౌడ్, హనీఫ్ అహ్మద్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా ఉప్పల వెంకటేష్

**జాహ్నవి చదువుకు ?10వేల ఆర్థిక సహాయం**

**దాతృత్వంతో ముందుకొచ్చిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్**

**సామాజిక బాధ్యతగా సేవలు కొనసాగింపు**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 ఏప్రిల్ 2026: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా నిలుస్తూ ఉప్పల వెంకటేష్ ముందుకొచ్చారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన పెంకుల జాహ్నవి (తండ్రి: మదన్) స్థానిక ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఫీజు చెల్లించడం కష్టంగా ఉండడంతో ఈ విషయాన్ని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన వెంటనే రూ.10,000 ఫీజు సహాయంగా అందించి విద్యార్థిని చదువుకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్, గంప శ్రీనివాసులు, పూరి రమేష్, ఉప్పల వెంకటేష్ అనుచరులు దారమోని గణేష్, ఆకారపు శివకుమార్, పోల నరేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ సమావేశం

## ఏజెండాపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల అసంతృప్తి

బెల్లంపల్లి, ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు

ఈసందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన ఏజెండాపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏజెండాలో ప్రజల అవసరాలకు ఉపయోగపడే అంశాలు లేకపోవడమే కాకుండా, పట్టణ అభివృద్ధికి సంబంధించిన విషయాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడినట్లు వారు ఆరోపించారు.

కౌన్సిలర్ల పై చైర్ పర్సన్ ఆగ్రహం

సాటి కౌన్సిలర్ల అభిప్రాయాలను పూర్తిగా పక్కనబెట్టి ఏజెండాను ఏకపక్షంగా సిద్ధం చేసినట్లు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన తమపై చైర్‌పర్సన్ మీరు అడగడం తప్పు అంటు ప్రశ్నించిన కౌన్సిలర్ల పై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.

కౌన్సిలర్ల ఆరోపణల ప్రకారం, కాంగ్రెస్ నాయకత్వంలోని మున్సిపల్ పాలన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా అజెండాను రూపొందించిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని



సూచించినప్పటికీ, "మా ప్రభుత్వం ఉంది... మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం" అంటూ చైర్ పర్సన్ మరికొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు స్పందించి గొడవకు దిగారని తెలిపారు.

అధికారుల మద్దతుతో అజెండాను ఆమోదించుకున్నారని విమర్శించారు.

ఖర్చులపై అనుమానాలు:

వాహనాల ఇన్సూరెన్స్ పేరుతో ?5.80 లక్షలు కేటాయించినప్పటికీ, సంబంధిత వాహనాల వివరాలు వెల్లడించలేదన్నారు.

స్ట్రీట్ లైట్స్ మరమ్మతులకు ?10 లక్షలు కేటాయించగా, 2025లో ?20 లక్షలతో కొనుగోలు చేసిన లైట్ల వివరాలు లేవని ప్రశ్నించారు.

ఆఫీస్ మరమ్మతులు, ఫర్నిచర్ కోసం సుమారు ?2.20 లక్షలు ఖర్చు చేయడాన్ని కూడా విమర్శించారు.

యూఐడిఎఫ్ నిధులతో డీపీఆర్ తయారీకి ?29 లక్షలు కేటాయించినా, ప్రణాళికలపై స్పష్టత లేదని అన్నారు.

నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు:

కార్ అలవెన్స్ విషయంలో నిబంధనలు పాటించకుండా వ్యక్తిగత వాహనాలను వినియోగిస్తున్నారని ఆరోపించారు. పదవతనం దుర్వినియోగం చేస్తే కలెక్టర్ కూ ఫిర్యాదు చేస్తామని అన్నారు

ప్రజా సమస్యలకు ప్రాధాన్యం లేదు:

డంపింగ్ యార్డ్ కోసం నిధులు తీసుకువచ్చినట్లు అంటున్నారు, అసలు బెల్లంపల్లి లో డంపింగ్ యార్డ్ లేకపోయిన నిధులు ఎలా తీసుకువచ్చారు అని ఏద్దేవా చేసారు.

రోడ్డు విస్తరణ, కూలగొట్టిన షాపుల సమస్య వంటి ఎన్నో ముఖ్య అంశాలను ఏజెండాలో చేర్చకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మొత్తంగా ఈ సమావేశ అజెండా ప్రజలకు ఉపయోగపడేదిగా కాకుండా ప్రజాధనాన్ని వృథా చేసే విధంగా రూపొందించబడిందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. పట్టణ అభివృద్ధి కి బి ఆర్ఇ ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరు సహకరిస్తారు ఇకనైనా పారదర్శకతతో పరిపాలన సాగించాలని వారు డిమాండ్ చేశారు....

## ఐకెపి కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుంది

### – ఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి

### –పలు గ్రామాలలో ఐకెపి కేంద్రాల ప్రారంభం



చిట్యాల ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర); ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదా మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి,తాళ్ల వెల్లంల వేంబాయి గ్రామాల్లో శనివారం నాడు ఐకెపి కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ధాన్యం విక్రయాలలో రైతులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాన్ని నేను కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, సర్పంచులు ఆవుల సుందర్ యాదవ్,గునిగంటి అలివేలు వెంకన్న,సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,నాయకులు అద్దెల లింగారెడ్డి,అద్దెల నర్సిరెడ్డి,పల్లపు ప్రశాంత్, ఆవుల మాధవి,అద్దెల ఉమా, కర్నాటి హరికృష్ణ,ఆశా వర్కర్లు రేణుక,విజయ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

### ఘన నివాళులర్పించిన బీసీ నేత ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జ్యోతిరావు పూలే 199వ జయంతిని ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ అంటరానితనాన్ని ఎండగట్టి సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు అని బాలికల విద్యాభివృద్ధికి పాటుపడిన ఆదర్శప్రాయుడుఅని సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాత నిలిచిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు ఆనాడు ఆయన మహిళాభ్యుదయానికి పునాదులు వేశాడని నేడు మనందరం మహిళలకు నిజమైన స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా వారి చేతిలో నిజమైన అధికారం పెట్టడం ద్వారా గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు పేద ప్రజలకు విద్య వైద్యం జీవనోపాధి అవకాశాలు కల్పించడమే మహాత్మ పూలేకు మనమిచ్చే ఘన నివాళి

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

కుకునూరుపల్లి, ఏప్రిల్ 11, విజన్ ఆంధ్ర : శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పూలే చిత్రపటానికి దళిత బహుజన శక్తి జిల్లా అధ్యక్షులు దబ్బేట కృష్ణ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కుల వివక్ష, అంటరానితనంపై పోరాడి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

## రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడిని కలిసిన జాతీయ మాల మహానాడు నాయకులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 11 : కేంద్ర మంత్రి, రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా(ఏ )జాతీయ అధ్యక్షులు రామ్‌దాస్ అత్‌వాలే ని జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు హైదరాబాద్ మంజీర అతిథిగృహంలో జరిగిన పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో ప కేంద్ర మంత్రి రామ్‌దాస్ అత్‌వాలే పాల్గొన్నారు. జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈమధ్యనే మూడోసారి రాజ్యసభకు ఎన్నికైన సందర్భంగా కేంద్ర మంత్రిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు,అనంతరం అలాగే నియోజకవర్గంలో ఉన్న దళిత, బహుజన సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించడం జరిగిందన్నారు, కేంద్ర మంత్రి తెలంగాణలో పార్టీని విస్తృతంగా ముందుకు తీసుకుపోయే సందర్భంలో పార్టీకి అనుబంధంగా కలిసి పని చేయాలని దిశ నిర్దేశం చేశారు.దళిత బహుజన సమస్యలపై కలిసి పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు. కేంద్ర మంత్రులని కలిసిన వారిలో జాతీయ మాలమహానాడు నియోజకవర్గ మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్ , హుస్నాబాద్ మండల నాయకులు సుంకర రమేష్ దేగల సతీష్ భీమదేవరపల్లి మండల నాయకులు డ్యాగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే దంపతుల ఆశయాలకు గౌరవంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేయాలి



హుస్నాబాద్ ఏప్రిల్ 11 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం, వివిధ పార్టీలు, సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పూలే దంపతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విద్య ఎంత ముఖ్యమో చాటి చెప్పిన మహనీయులని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ జయంతి వేడుకలు నిర్వహించడం మాత్రమే కాకుండా, వచ్చే ఏడాది 200వ జయంతి నాటికి పట్టణంలో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేయాలని కోరారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బానిసత్వం వల్ల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని, విద్య ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జన జాగృతి అధ్యక్షులు ముక్కెర సంపత్ మాట్లాడుతూ రాజులు, బ్రిటిష్, బ్రాహ్మణ వ్యవస్థలను వ్యతిరేకిస్తూమూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు పూలే అని అన్నారు.అంబేద్కర్ సంఘం నాయకులు తొందూరు ఎల్లయ్య మాట్లాడుతూ 200వ జయంతి సందర్భంగా తప్పకుండా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు విగ్రహ కమిటీ చైర్మన్ బి.శివయ్యకు విజ్ఞప్తి చేశారు.బీఎస్పీ నాయకులు మారేపల్లి సుధాకర్, దేగల వెంకటేష్ మాట్లాడుతూ పూలే రచించిన గులాంగిరి, సత్యశోధక సమాజం వంటి గ్రంథాలను యువత చదవాలని, వాటి ద్వారా పూలే చేసినత్యాగాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుర్ర వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాములు, దండి కొమురయ్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, బీఎస్పీ నాయకులు వెలుపుల రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు టి.ఎల్లయ్య, ఫ్రాంక్లిన్, కొమ్ముల సంపత్, హర్షం జనార్దన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనలో మొదటి స్థానంలో బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ

### మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



బద్వేలు, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటీ 2025–26 ఆర్థిక సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ సంచాలకులు బద్వేలు మార్కెట్ యార్డుకు మార్కెట్ పీపు 2.05 కోట్లు లక్ష్యంగా ఇవ్వగా దానిని కమిటీ మరియు సిబ్బంది సహకారంతో 2.21 కోట్లు వసూలు చేసి జిల్లాలోని బద్వేల్ మార్కెట్ కమిటీ వసూలు చేసి లక్ష్యసాధనలో మొదటి స్థానం సంపాదించడం జరిగిందని బద్వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ తెలిపారు అదేవిధంగా బద్వేలు మార్కెట్ యార్డ్స్ మొదటి స్థానంలో ఉండడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి లకు, కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం:

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దిండిగల్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో ఇటీవల జరిగిన భారీ అగ్నిప్రమాదం పట్ల బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన ‘ఎస్.వి.ఎన్ ఈవెంట్స్’ గోదామును శనివారం ఆయన సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు.

**తీవ్ర ఆవేదనలో బాధితుడు:**

ప్రమాద స్థలిని పరిశీలిస్తున్న సమయంలో గోదాం ప్రొప్రైటర్ వెంకటేష్ ఎమ్మెల్యే వద్దకు వచ్చి తన ఆవేదనను వెళ్లగక్కారు. సంవత్సరాల కష్టం అగ్నికీలల్లో బూడిదైందని, కోలుకోలేని విధంగా నష్టం వాటిల్లిందని వివరిస్తూ ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. బాధితుడిని ఓదార్చిన ఎమ్మెల్యే.. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మీడియాతో మాట్లాడుతూ.. “ఇటీవల కాలంలో అగ్నిప్రమాదాలు పెరగడం ఆందోళనకరం అన్నారు. ఎస్.వి.ఎన్ ఈవెంట్స్ గోదాం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఉపాధి కల్పిస్తున్న ఇలాంటి సంస్థలు కుప్పకూలితే ఎన్నో కుటుంబాలు రోడ్డున పడతాయి అని తెలిపారు. బాధితుడు వెంకటేష్ తిరిగి నిలదొక్కుకోవడానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం,” అని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్ పాల్గొన్నారు. అలాగే నాయకులు అలుగారి సత్యనారాయణ, సగ్గిడి శ్రీనివాస్ రావు, వారాల వినోద్, గుబ్బల లక్ష్మీ నారాయణ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్, ధనుంజయ్, దామోదర్, రఘుపతి రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

## నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట సర్కిల్, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డీఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నల్లపు లింగయ్య నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.
పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై సమగ్రంగా చర్చిస్తూ, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు విధానంపై సీఐలు, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు సమయంలో అనుసరించాల్సిన విధానాలు, సేకరించాల్సిన ఆధారాలు, ప్రామాణిక విధానాలు ( ఎస్ఓపి) గురించి వివరంగా మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీమాట్లాడుతూ
ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం దర్యాప్తు జరిపి కేసులను ఛేదించాలని సూచించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు పటిష్ట ఆధారాలు సేకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో దర్యాప్తు జరపాలని పేర్కొన్నారు.
అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి వాటిని నిర్మూలించాలని ఆదేశించారు. పోక్సో, ఎస్సీ ,ఎస్టీ, ఇతర గ్రేవ్ కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి 60 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీసు అధికారి స్టేషన్ మేనేజ్‌మెంట్‌తో పాటు పూర్తి స్థాయి దర్యాప్తు పరిజ్ఞానం కలిగి ఉండాలని, కేసులను ప్రతిరోజూ ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు.
ాతీతీఅజవాూశ్రీఅజవ రోడ్డు భద్రత కార్యక్రమాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సీఐలు శివశంకర్, సైదులు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, సతీష్ రెడ్డి, విజయ్, స్టేషన్ రైటర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



చిట్యాల ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర); జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహనీయుల విగ్రహాల వద్ద జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ విచ్చేసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప భారతీయ సామాజిక సంస్కర్త విద్యావేత్త,కుల వ్యతిరేక ఉద్యమకారుడు,నిమ్న వర్గాల, దళితుల మహిళల విద్యాభివృద్ధికి సామాజిక సమానత్వానికి అంటరానితన నిర్మూలనకు జీవితాంతం పోరాడారు.ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలలను స్థాపించిన ఆద్యుడని ఆమె కొనియాడారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్,కోనేటి ఎల్లయ్య,బొబ్బిలి సందీప రామిరెడ్డి,ఎస్ కె షబాన అజీమ్, వనమా వెంకటేశ్వర్లు,గాదే లింగస్వామి,దేశపాక రాజేష్ గాలి లింగయ్య,మంచాల గణేష్,కోనేటి కృష్ణ,దాసరి నరసింహ,కోల్లోజు శ్రీను,అవి రెడ్డి సుందర్,పాల మహేష్,నోముల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై సతీష్ రెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్‌పల్లి గ్రామంలోప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాల నివారణ, రోడ్డు భద్రత, మరియు వేసవికాల జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ రెడ్డి మాట్లాడుతూ
సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటిపి లు, బ్యాంకు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే మోసాలకు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు గోల్డెన్ ఓవర్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో దొంగతనాలు నివారించేందుకు ప్రతి ఇంటి వద్ద, గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో దొంగతనాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు భద్రతపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. వేసవికాలంలో పిల్లలు ఈతకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు ప్రత్యేకంగా గమనిస్తూ ఉండాలని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.
గ్రామ ప్రజలు పోలీసులతో సహకరించి నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హత్యకు పాల్పడ్డ దోషికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం .

### -ఖాజీపేట లో హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులకు జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ భరోసా

కడప ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) ఖాజీపేట మండలంలోని అగ్రహారం గ్రామంలో బాలిక హత్యకు పాల్పడ్డ దోషికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని బాలిక కీర్తన తల్లిదండ్రులకు జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని జిల్లా ఎస్.పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్.పీ ని హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులు కలిసి తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పీ ని కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బాలిక తల్లిదండ్రులను ఓదార్చుతూ నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ వారికి హామీ ఇచ్చారు.

# మహిళా అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

### లి అసమానతలను వ్యతిరేకించిన గొప్ప వ్యక్తి..

### లి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..



నిజామాబాద్ ఏప్రిల్11:( విజన్ ఆంధ్ర) మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జ్యోతి బా పూలే జయంతి ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల కోసం సతీమణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు. ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధ కు సమాజాన్ని స్థాపించారని గుర్తు చేశారు. ఒక మహనుభావుడిని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు. ప్రధాని మోదీ కూడా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళిక రూపొందించకుండా మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కార్పొరేటర్లు జ్యోతి మురళి, మల్లేష్ యాదవ్, బెల్లాల్ శశాంక్, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ది అరాచక పాలన

ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఈ విధానాలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి గురించి ప్రస్తావిస్తూ, యువతలో ఆయనకు ఉన్న పట్టుదల, ప్రజా నిబద్ధత భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి నాయకులు మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు.
అనంతరం, మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేటీఆర్ ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి, సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ తొలి చైర్మన్ భరత్ కుమార్, నాయకులు కర్నాటి రమేష్ గౌడ్, డాక్టర్ రాజునాయక్, ఈదమ్మల బలరాం, జెర్కోని రాజు, బద్రీనాథ్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ వద్ద ఆర్టిజన్ కార్మికులకు మద్దతు తెలిపిన "కోనేరు చిన్ని"



పాల్వంచ. ప్రతినిధి ఏప్రిల్ 11. (విజన్ ఆంధ్ర) పాల్వంచ మండలం:ఈరోజు కె.టి.పి.యస్ కర్మాగారం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టీషన్ ఒకాంటాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధనకై జరుగుతున్న సమ్మె కార్యక్రమంలో పాల్గొని సంఘీభావాన్ని, సంపూర్ణ మద్దతును తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కొనేరు చిన్ని గారు మాట్లాడుతూ కార్మికుల దగ్గరికి రావటం,కార్మికుల సమస్యలు తెలుసుకోవటం,కార్మికుల సమస్యల కోసం వారితో కలిసి పోరాటం చేయడం చిన్నప్పటి నుండి అలవాటు అని,1998లో ఇదే సమ్మె చేస్తా ఉంటే వారి నాన్న కోనేరు నాగేశ్వరరావు . ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ రోజులో 1200 వందల మందిని ఒకేసారి పేర్మినెంట్ చేపించిన ఘనత కోనేరు నాగేశ్వరావు ది తెలిపారు.గతంలో అర్టీషన్ కార్మికులు అనేకసార్లు సమ్మె చేశారు గేటు ముందు.నేను ప్రతి సమ్మెకు వచ్చిన,ప్రతి సమ్మేల్లో కూడా కార్మికుల పక్షాన నిలబడి వారికీ న్యాయమైన పోరాటాలు,న్యాయమైనటువంటి డిమాండ్లను నిర్వచాలని ప్రతిసారి నేను ఉద్యమంలో పాల్గొన్నానని నేను మరొక్కసారి మీ అందరికీ గుర్తు చేస్తున్నాను.

కార్మికుల సమస్యల ఏదైతే సమస్య ఉందో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లండి,అది కాకుండా కార్మికులకు పిచ్చిపిచ్చిగా నోటీసులు ఇచ్చి బెదిరిస్తే మేము సహించము.గత 9 సంవత్సరాలుగా చేస్తున్న కార్మికులకు మాట ఇచ్చారు పేర్మినెంట్,అన్ని విధాలుగా న్యాయం చేస్తామని చెప్పు ఇవాళ్ళ శాంతియుతంగా చేస్తున్న సమ్మెను అడ్డుకోకుండా డిఎస్పీ కి చెప్పాను,ఎస్పీ కి చెప్పి,వాళ్ళు వాళ్ళు ఏదైతే ప్రశాంతంగా చేస్తున్నారో ఆ ఉద్యభానికి ఎటువంటి అడ్డంకులు సృష్టించొద్దు అని పోలీస్ వారికీ చెప్పరు. ఇక్కడికి రాక ముందే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మీ యొక్క సమస్యలు ఫోన్ ద్వారా వివరించ.ఇది అబద్ధం కాదు,నిన్న మొన్న పేపర్ లో వచ్చిన పేపర్ కటింగ్,మీకు వాళ్ళు ఇచ్చిన నోటీసు ఏది యితే పేపర్లు వచ్చినయా వారికి వాట్సాప్ ద్వారా పెట్టి ప్రత్యక్షంగా మాట్లాడి నేను అక్కడికి వెళు తున్న సార్,వారికి మనం తొందరలో న్యాయం చేయాలి అని చప్పగా వారు కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలో తప్పనిసరిగా న్యాయం చేస్తామని మనస్ఫూర్తిగా చెప్పారు.తమిళనాడు ఎన్నికలు వున్నా బట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సందర్భంగా నేను మీకు మాటిస్తున్న రెండు మూడు రోజుల్లో మీ డిమాండ్లకు ప్రభుత్వం తప్పనిసరిగా మిమ్మల్ని అందరిని పిలిచి మాట్లాడి మీకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంది

గత ప్రభుత్వం చేసినటవంటి అప్పులు గాని,ఈ సంస్థని దివాలా తీసిన తీరు గానీ,అనేక ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వం ఉంది.సోదరులు చెప్పినట్టు దీనికి ఏమి భారం పడదు కాబట్టి న్యాయమైన డిమాండ్లు ఏదైతే ఉందో కార్మికులకు పర్మినెంట్ చేయాలి, కార్మికులకు కేటీపీఎస్ స్కూటర్స్ లో ఇల్లు,హాస్పిటల్ సౌకర్యం తదితరుల డిమాండ్లను తప్పనిసరిగా రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్క . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తాం.తప్పనిసరిగా కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేల తో కలిసి మీ న్యాయమైన డిమాండ్లు మీకు మద్దతుగా,అండగా ఉంటామని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,2వ డివిజన్ కార్పొరేటర్ భవిత,3వ డివిజన్ కార్పొరేటర్ హోలీ శ్రీను,5వ డివిజన్ కార్పొరేటర్ నూకాల సరిత,45వ డివిజన్ కార్పొరేటర్ దంతబోయిన నరేష్,55వ డివిజన్ కార్పొరేటర్ హరిహరన్ యాదవ్,59 వ డివిజన్ కార్పొరేటర్ రవి రాంబాబు,39వ డివిజన్ నాయకులు జొన్నాడ కృష్ణ,టి.యు.ఎఫ్ నాయకులు రషీద్,మల్హార్, వివిధ పార్టీల నాయకులు, విద్యుత్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు - అయిత ప్రకాష్ రెడ్డి, బట్టు కరుణాకర్




మల్హార్, ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపేందుకు జూబ్లీహిల్స్ లోని దస్పల్లా హోటల్ లో ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొని, నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి అనుభవం రాజ్యసభలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించడానికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కూడా పాల్గొని వేం నరేందర్ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవము

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవం, తల్లిదండ్రుల సమావేశము ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,లీడ్ గ్రూప్ ట్రైనర్ కొండమీది వెంకటరత్నం, అబాకస్ ట్రైనర్ సతీష్,కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ఏ. ఐ .ట్రైనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు నూతన పద్ధతిలో విద్యావిధానాన్ని ఏ విధంగా బోధించాలి. మారుతున్న విద్యావిధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

అంతేకాకుండా ఈ పాఠశాల లో చదివిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నారని పాఠశాల యాజమాన్యానికి కరస్పాండెంట్ కు వక్తలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పాఠశాల విద్యపై సంతృప్తిని ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వనజ ,సుగుణ, లావణ్య, మౌనిక, మాధవి ,సరిత ,స్వప్న, లక్ష్మి, రమాదేవి ,చంద్రిక, సంగీత ,మమత, మానస ,వాసవి, పాఠశాల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిబా పూలే

కడప,ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) మహాత్మా జ్యోతిబా పూలే అందరికీ ఆదర్శ ప్రాయుడు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జేసీ డా. నిధి మీనా పిలుపునిచ్చారు.

శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు మహాత్మ జ్యోతిబా పూలే 200 వ జయంతి ఉత్సవాలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ డా. నిధి మీనా హాజరవ్వగా. గౌరవ అతిథులుగా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అభివృద్ధి డైరెక్టర్ వడ్ల శ్రీనివాసచారి, రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం. శ్రీధర్, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, రాష్ట్ర నూరు భాష అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ నగూర్ వీరభద్రుడు, రాష్ట్ర దాసరి అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ గోవింద్ సుబ్బయ్య, రాష్ట్ర యాదవ్ అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ యాదవ్ తదితర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. "సత్య షోడచ సమాజం" అనే సంస్థను నెలకొల్పిన ఆయన అన్ని వర్గాల వారి మధ్య అసమానతలు తొలగించేందుకు కృస్తిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలను.దోపిడీ వ్యవస్థ, అంటరాని తనం నుండి విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే గిట్టని జ్యోతి రావు పూలే అందరి ఆనందాన్ని కోరే ఆశావాది, ఆశాజ్యోతి అన్నారు. సమాన హక్కుల కొరకు, కులవ్యవస్థ నిర్మూలనకు, అట్టడుగు జాతుల విద్యాభివృద్ధి కోసం.. సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చారన్నారు. సామాజిక పరిణామాలకు, సంఘ సంస్కరణలకు.తండ్రి లాంటి వారు పూలే అని పేర్కొన్నారు.

డిఆర్వో మల్లికార్జున మాట్లాడుతూ.కుల వ్యవస్థను రూపుమాపాలంటే.ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతంగా అభివృద్ధి చెందినపుడే సాధ్యమవుతుందన్నారు. వీటన్నింటినీ అధిగమించాలంటే.ఒక్క విద్య వల్లనే సాధ్యం అవుతుందని అనుభవ పూర్వకంగా గ్రహించిన అధ్యయనకర్త జ్యోతిరావు పూలే అన్నారు.

ఎస్డీసీ వెంకటపతి మాట్లాడుతూ.బాలికల విద్యను ప్రోత్సహించిన మొట్టమొదటి స్ఫూర్తిదాయకమైన మహనీయులు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే గిట్టని జ్యోతిబా పూలే అందరి ఆనందాన్ని కోరే ఆశావాది అని. ఆయన అందరికీ ఆరాధ్యుడు అని అభివర్ణించారు. జ్యోరావు పూలే పేరు అంటే తప్పు చేసిన వారికి సింహ స్వప్నం అన్నారు. అప్పటి హిందూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతే.. ఆయన లక్ష్యంగా నిస్వార్థ జీవితాన్ని గడించారన్నారు. భారత స్వాతంత్ర్యానికి వందేళ్లకు మునుపే జన్మించిన పూలే.. సమాజంలో మహాత్మునిగా గుర్తింపు పొందరన్నారు. జ్యోతిరావు పూలే.. రైతుబంధవుడు, బహుజన సామాజిక విప్లవోద్యమ పితామహుడు అని.. ఆయన మానవ జాతి వున్నంతవరకు ఆదర్శమూర్తిగా ఆయన పేరు నిలిచిపోతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు.అభివృద్ధి అనేది ఒక్కరోజే సాధ్యం కాదు. ఓపిక సహనంతో నితంతర కృషితోనే.సమాజంలో మార్పు, అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే లాంటి మహానుభావులు మన భారతావనిలో ఎంతో మంది ఉన్నారని.. వారందరి అడుగుజాడల్లో నడిస్తే.. సమాజంలో మార్పు అనేది జరుగుతుందన్నారు. ఇలాంటి మహనీయులు స్మరించుకొనే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం మన అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమానికి ముందుగా మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి ముఖ్య అతిధులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అంతకు మునుపు పాత బస్టాండు వద్ద పూలే సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జున, సాంఘీక, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి లు, పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జున, జిల్లా సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ అధికారి సరస్వతీ, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి జయసింహాలు, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి విజయ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ బాలయ్య కుటుంబానికి శ్రీను బాబు పరామర్శ

మల్హర్, ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలోని వళ్లేంకుంట గ్రామంలో ఇటీవల మరణించిన బొమ్మ బాలయ్య దశదిన కర్మ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు. బాలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఆయన, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులు ఐత రాజిరెడ్డి, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, వల్లెంకుంట ఉప సర్పంచ్ కట్కం స్వప్న నరేష్, పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి ప్రధానమంత్రి సంసత్ ఖేల్ మహోత్సవంలో విద్యార్థులు

కేశంపేట ఏప్రిల్12( విజన్ ఆంధ్ర) పార్లమెంటు పరిధిలో నిర్వహించే మండల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్లో కేశంపేట గ్రామం విద్యార్థులు మొదటి స్థానం మరియు రెండవ స్థానంలో చింతకుంటపల్లి విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులుగా కంచుకోట మహేష్ మరియు కర్రెడ్డ నరేందర్ రెడ్డి యుగంధర్ పీఈటి ఆనంద్ బాబు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి కబడ్డీ టీములు పాల్గొని గట్టి పోటీ నెలకొల్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణ ఆధ్వర్యంలో యువత క్రీడల్లో రాణించాలని నేటి యువతకు క్రీడారంగంలో ప్రోత్సాహం ఎంతో సహాయం కలిగించాలని కోరారు.

## జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

చిట్యాల ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీలు పరిధిలోని ఒకటవ వార్డు శివనేని గూడెంలో జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త దళిత అనగారిన వర్గాల అభ్యున్నతికే పాటుపడిన మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1948లో స్త్రీల విద్యకై పూణేలో మొదటి బాలికల పాఠశాల స్థాపించారు.కుల వ్యవస్థ అంటరానితనం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.ఈ కార్యక్రమంలో రుద్రవరం యాదయ్య,రుద్రవరం దశరథ,ఎడ్ల మహాలింగం రుద్రవరం సహదేవుడు,గంగాపురం లింగస్వామి,రుద్రవరం కుమార్, రుద్రవరం మధు,రుద్రవరం శ్రీకాంత్,రుద్రవరం నవీన్,గాద యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద కాలేజీలో ఫేర్వెల్ పార్టీ

- సీనియర్లకు భావోద్వేగ వీడ్కోలు
- నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి
- ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలి: ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనపై దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి అన్నారు. వివేకానంద కళాశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. గత విద్యా సంవత్సరపు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఉదయం నుంచే సంప్రదాయ దుస్తులతో కళాశాలకు చేరుకున్న విద్యార్థులతో ప్రాంగణం పండుగలా మారింది. జ్యోతి వెలిగింపుతో ప్రారంభమైన ఈ వేడుకలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు, వినోద ప్రదర్శనలు అందరినీ అలరించాయి. స్వామి వివేకానంద సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించిన ప్రిన్సిపాల్ క్రమశిక్షణతో పాటు పట్టుదల ఉంటే విజయాలు సులభమని తెలిపారు. పోటీ ప్రపంచంలో ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపల్.. డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన సర్పంచ్ బండి స్వామి



మల్హర్, ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని తాడిచర్ల గ్రామంలో శనివారం సందడి నెలకొంది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఇద్దరు కుమారుల దోతి ఫంక్షన్ కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా తాడిచర్ల గ్రామ సర్పంచి బండి స్వామి మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఆయనతో కాసేపు ముచ్చటించారు. గ్రామ విశేషాలను, ప్రస్తుత పరిణామాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు.

జన్నారం, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని శని వారం రోజున జన్నారం మండల విశ్వకర్మ సం ఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వే సి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లా డుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్న తికి మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలు చిర స్మరణీయం అని అన్నారు. విద్య ప్రాధాన్యతను పెంపొందించడంలో ఆయన చేసిన కృషి మరువలే నిదని కొనియాడుతూ ఆయన ఆశయాలను కొన సాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ సంఘం జిల్లా శ్రీరాముల గంగాధర్, గౌరవ అధ్యక్షులు యశోద గురువయ్య, ఉపాధ్యక్షులు శ్రీ రాముల వెంకటేష్, రాగుల రామచంద్రం, కట్ట వెంక టేష్, బిసి సంఘం నాయకులు కోడూరి చంద్రయ్య , సంఘ నాయకులు రమేష్, అంజి, విజయ్, హరీ ష్, కిరణ్, సాయి,శ్రీను, సతీష్ తదితరులు పాల్గొ న్నారు.

## సింగూరు ప్రాజెక్టు నుంచి దిగునకు 0.3 టీఎంసీల నీటి విడుదల..

– వేసవి తాగునీటి అవసరాల కోసం



చౌటకూర్ ఏప్రిల్ 11( విజన్ ఆంధ్ర) :ఉమ్మడి పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు, ఉ మ్మడి మెదక్ జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టుగా పేరుగాంచిన ఈ చోటూరు నుంచి శనివారం రాత్రి దిగువనున్న మంజీరా నదిలోకి నీటిని గేట్ల ద్వారా విడుదల చేశారు. ప్రాజెక్టు అధికారుల ప్రకారం, 0.3 టీఎంసీల ) నీటిని తాగునీటి అవసరాల కోసం మాత్రమే వదులుతున్నారు. వేసవికాలం కావడంతో దిగువన ఉన్న ప్రాంతాల్లో తాగునీటి కొరత ఎదుర్కొంటున్నారు. ఈ నీటి విడుదల ద్వారా ఆ ప్రాంతాల తాగునీటి సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. సింగూరు ప్రాజెక్టు గత కొన్ని సంవత్సరాలుగా ఈ జిల్లాలో తాగునీటి, సాగునీటి అవసరాలకు ముఖ్యమైన మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈసారి కూడా వేసవి ఒడిదుడుకుల్లో దిగువన గ్రామాల్లో నీటి సమృద్ధి కల్పించేందుకు ఈ చర్య తీసుకున్నారు. మంజీరా నది పట్టణంలో ఈ నీరు చేరడంతో దిగువన ఉన్న కొన్ని మండలాల్లో తాగునీటి సరఫరా సహజంగా మెరుగుపడనుందని ఆధారాలు సూచిస్తున్నాయి.

## పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయి

-ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు.

-నోస్ ఫార్మసిటికల్స్ జరిగిన అగ్ని ప్రమాదం

-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ సత్యం

చిట్యాల ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర); పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని శాసనమండలి సభ్యులు నెలికంటి సత్యం అన్నారు.శనివారం నాడు చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామ పరిధిలోని నోస్ ఫార్మసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ లో జరిగిన అగ్నిప్రమాదంపై తీవ్ర గ్రహం వ్యక్తం చేశారు ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ రసాయన పరిశ్రమలు లాభాపేక్షతో కనీస బద్ధత నిబంధనలు కూడా పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కార్మిక శాఖ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్లు



తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వెంకటేశ్వర్లు లక్ష్మణ్ కుమార్ లు కార్మికులకు అత్యాధునిక వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అవసరమైతే ప్రత్యేక వైద్య బృందాలను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించడంతోపాటు దీర్ఘకాలిక పునరావాస చర్యలు కూడా చేపట్టాలని సూచించారు. ఇప్పటికైనా పరిశ్రమల భద్రత ప్రమాణాలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని నిబంధనలను పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడం శ్రవణ్ కుమార్,మండల కార్యదర్శి ఎం డి అక్బర్,సహాయ కార్యదర్శి జిల్లా సత్యం,నాయకులు బొడిగ సైదులు,జిల్లా యాదయ్య,బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయం,జిల్లా లక్ష్మయ్య,షరీఫ్,బొలుగురి లింగయ్య,బొబ్బిలి శంకర్ రెడ్డి,సీమ అంజయ్య,దేవేందర్ మిద్దెల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా చరణ్ సింగ్



నల్లబెల్లి, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని బిల్యానాయక్ తండా గ్రామానికి చెందిన మాలోతు చరణ్ సింగ్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే దొంతికి చరణ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, మాజీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, మండల నాయకుడు చార్ల శివారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, వార్డు సభ్యులు మాసంపల్లి అఖిల్, కదురు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుకూరు మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చౌటకూర్ ఏప్రిల్ 11( విజన్ ఆంధ్ర) :- చౌటుకూరు మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, మాజీ ఎంపీపీ భూమిరెడ్డి సుభాష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ మాట్లాడుతూ చౌటుకూరు మండలానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. మొత్తం రూ. 14 లక్షల 50 వేల మేర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆపద సమయాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి జ్యోతి రావు పూలే: జిట్టా నగేష్

చిట్యాల ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర); అణగారిన వర్గాల అభ్యున్నతికి, కుల వ్యవస్థ నిర్మూలనకు సత్యశోధక్ సమాజ్ ని మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం నాడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మహిళలకు చదువు అవసరం అని, తన బార్య సావిత్రి బాయ్ పూలే కి అక్షరాలు నేర్పి, ఆమెను ఉపాధ్యాయులు గా తయారు చేసి, మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. పూలే జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కేవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు నోముల పురుషోత్తం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పాల లక్ష్మయ్య, జిట్ట నరేష్, బాకీ అండాలు, మేడి శోభ, జనపాల జ్యోతి, యమున, ముత్తయ్య, శేఖర్, రమణ, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చర్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

### చేసిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్

అలంపూర్ ఏపీల్ 11(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, జోగులాంబ అమ్మవారి టెంపుల్ మెంబర్ విశ్వనాథ్ రెడ్డి, రాజోలి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దస్తగిరి సీసీ రోడ్డు కు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడతాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావీదు, పెద్ద రెడ్డి, రంగస్వామి, కుమాకర్ రెడ్డి, భాస్కర్, మోషు, ఈశ్వర్, శాంతిరాజ్, వార్డు మెంబర్లు రాజేశ్వరి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు



## పూలే చూపిన మార్గమే సమాజానికి దారి

### -పూలే విగ్రహం లేకపోవడం శోచనీయం

### -మర్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పూలే జయంతి

మర్పల్లి, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర):వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ భారతదేశంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం తొలి పోరాట యోధుడిగా మహాత్మ జ్యోతిరావు పూలే నిలిచారని పేర్కొన్నారు. కుల వివక్ష, అసమానతలు అధికంగా ఉన్న కాలంలో అణగారిన వర్గాల కోసం పోరాడి వారికి విద్య, హక్కులు అందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

అదేవిధంగా సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి సమాజంలో ఉన్న అన్యాయాలను ప్రశ్నిస్తూ సమానత్వ భావనను బలపరిచారని తెలిపారు. మహిళా విద్యకు పునాది వేసి, బాల్య వివాహాలు, కుల వివక్ష వంటి సామాజిక కీడులను నిర్మూలించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. మర్పల్లి మండలంలో ఇప్పటి వరకు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం లేకపోవడం ఎంతో బాధాకరమని, ఇది స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని జరగకపోవడం శోచనీయమన్నారు. ఇంతటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన ఆశయాలను యువతకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఇకముందైనా మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. విగ్రహం ఏర్పాటు చేస్తే సమాజానికి ఆదర్శంగా నిలిచి, యువతలో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ ప్రభాకర్, సాక్షి రిపోర్టర్ సుధాకర్ రెడ్డి, మన తెలంగాణ రిపోర్టర్ నర్సింలు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మహేష్ ,విజన్ ఆంధ్ర రిపోర్టర్ వెంకటేశం, జనం సాక్షి రిపోర్టర్ మన్నె శివప్రసాద్ , శెట్టి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తక్కలి శివ, పులపల్లి శేఖర్, పైల నర్సింలు, తక్కలి శేఖర్, పోలాస్ భరత్, పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల కేంద్రంలో జరగబోయే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### మండలంలోని అన్ని గ్రామాల హిందూ కుటుంబాలకు ఆహ్వానం

### హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు చింతకాయల దుర్గేష్

పాపన్నపేట, ఏప్రిల్ 11, విజన్ ఆంధ్ర : పాపన్నపేట మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం సందర్భంగా ఈ నెల 19న ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాపన్నపేట మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు చింతకాయల దుర్గేష్ జి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుర్గేష్ జి మాట్లాడుతూ.. హిందూ సమ్మేళనం నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా



యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బ్యాతోల్ తిమ్మాయపల్లి శాంతానంద స్వామిజి, వనముల ఓంకార్ జి ఆర్ ఎస్ ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. వారి ఉపన్యాసాలు హిందూ ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. సమ్మేళనంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాలనుండి భక్తులు, హిందూ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన సమితి అధ్యక్షుడు చింతకాయల దుర్గేష్, ఉపాధ్యక్షులు మల్లవెంల రాజు, జిన్నా గోపాల్, ముని కుమార్, కార్యదర్శులు తోట్ల శివరాములు, లొంద రాజు, పల్లె సంతోష్, కోశాధికారి సాలె దుర్గేష్, సభ్యులు నాయి కోటి నిఖిల్ కుమార్, గడ్డమీద విట్టల్, బోల దుర్గ ప్రసాద్, ఈగ దత్తు, మన్న శంకర్, పల్లె సాయిబాబా, రాజశేఖర్, కొత్త సాయిబాబా, బద్రి యాదగిరి, రావు గారి సాగర్, గోపీకృష్ణ, మనోహర్, సుంకరి దుర్గాప్రసాద్, పుట్టల మల్లేశం, గొర్రె ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తాడిచర్లలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం



మల్హర్, ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి శనివారం విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను గౌడ సంఘం నాయకులు బొబ్బిలి నరేష్, కోట మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. గ్రామంలో పర్యటించిన ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. సామాజిక వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటాలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి

అలంపూర్ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంశ్ అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో 17వ వార్డు లో అయిజ బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మధు మాస్టర్ తండ్రి సి.నర్సింహులు శనివారం అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్లాస్ పూరం నరసింహారెడ్డి, నాగర్ దొడ్డి వెంకటరాములు, బి ఆర్ ఎస్ వి. జిల్లా కో- ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, మధు మాస్టర్ ఇంటి చేరుకొని సి నర్సింహులు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజారాం దుబ్బ లో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్



బాన్సువాడ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : బాన్సువాడ మండల పరిధిలోని తాడుకోల్ ఆమ్లెట్ గ్రామం రాజారాం దుబ్బలో నెలకొన్న నీటి సమస్యను శనివారం గ్రామ సర్పంచ్ అందే రమేష్ కుమార్ పరిష్కరించారు. కాలనీ ప్రజల దాహం తీర్చేందుకు చాలా రోజులు గా ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు సింగిల్ మోటార్ బిగించి వాళ్లకు నీటి సమస్య లేకుండా చేయడం జరిగినది అని సర్పంచ్ తెలి పారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు త్రాగనీరు ఇబ్బంది ఉండకూ దదన్న లక్ష్యంతో నేడు బోరు సింగిల్ మోటార్ బిగించి వాళ్లకు నీటి సరఫరా ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాజిద్, వార్డ్ మెంబర్లు సతీష్ రెడ్డి, ఆమేర్ కాలనీ వాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమం

సామాజిక విప్లవకారుడిగా పూలే సేవలు గుర్తింపు

బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 11 ఏప్రిల్ 2026: బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక విప్లవకారుడిగా, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సంఘసంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. అనగారిన వర్గాల విద్యాభివృద్ధి, స్త్రీ విద్యా వ్యాప్తి కోసం 58 పాఠశాలలు స్థాపించి, "అందరూ చదవాలి -- అందరూ ఎదగాలి" అనే లక్ష్యంతో దళిత బహుజనులకు విద్యను అందించిన మహనీయుడని తెలిపారు. అలాగే 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి బడుగు, బలహీన వర్గాలు మరియు మహిళల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, మానవత్వం అనే విలువలను సమాజానికి అందించిన మహాత్ముడిగా పూలేను స్మరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివేకానంద కాలేజీలో ఫేర్‌వెల్ పార్టీ

- సీనియర్లకు భావోద్వేగ వీడ్కోలు
- నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి
- **ఉన్నత లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలి: ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి**

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనపై దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి అన్నారు. వివేకానంద కళాశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. గత విద్యా సంవత్సరపు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఉదయం నుంచే సంప్రదాయ దుస్తులతో కళాశాలకు చేరుకున్న విద్యార్థులతో ప్రాంగణం పండుగలా మారింది. జ్యోతి వెలిగింపుతో ప్రారంభమైన ఈ వేడుకలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు, వినోద ప్రదర్శనలు అందరినీ అలరించాయి. స్వామి వివేకానంద సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించిన ప్రిన్సిపాల్ క్రమశిక్షణతో పాటు పట్టుదల ఉంటే విజయాలు సులభమని తెలిపారు. పోటీ ప్రపంచంలో ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపల్.. డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సజావుగా కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకనం,

కందనూలు,ఏప్రిల్ 12 (విజన్ఆంధ్ర)ఇప్పటి వరకు 99675 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి అయ్యిందని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు పదో తరగతి పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనం సజావుగా జరుగుతోందని, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రక్రియ కొనసాగుతోందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈనెల 1వ తేదీ నుండి కొనసాగుతున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ చేశారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించి జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.

మూల్యాంకనంలో పాల్గొన్న ఎగ్జామినర్ల పనితీరును పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూల్యాంకన ప్రక్రియ కోడింగ్, డీ కోడింగ్ సజావుగా నిర్వహించాలని సూచించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మూల్యాంకన ప్రక్రియ సజావుగా నిర్వహించేలా పలు సూచనలిచ్చారు. మౌలిక వసతులు, భద్రతా చర్యలు, రికార్డుల నిర్వహణ, మార్కుల నమోదు ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. నేటి వరకు 99675 పదో తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ పూర్తి అయ్యిందని, బయోసైన్స్ సబ్జెక్టుకి సంబంధించిన జవాబు పత్రాల డీకోడింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నేటి వరకు 1,36,291 జవాబు పత్రాలు జిల్లాకు వచ్చాయని ఈనెల 13వ తేదీన జరగనున్న సోషల్ పరీక్ష అనంతరం జిల్లాకు కేటాయించిన జవాబు పత్రాలు రానున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మూల్యాంకన కేంద్రంలో కురుమయ్య, రాజశేఖర్ రావు, లతదేవి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

కొత్తగూడెం ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో శనివారం నాడు (11 ఏప్రిల్ 2026)రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేం రాజు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ సభను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఎం ఎం.శాలేం రాజు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు,విద్యా విస్తరణకు చేసిన సేవలు అపారమని తెలిపారు.సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం,సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ,పూలే సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీఎం. ఎం.శాలేం రాజు,ఎస్ఓ టు జీఎం జి.వి. కోటి రెడ్డి,ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు,అదనపు మేనేజర్ బి. అనంత రామయ్య(బిసి ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్),ఎస్.శకినాల సమ్మయ్య,వి. మల్లికార్జున రావు(బ్రాంచ్ సెక్రటరీ,ఏఐటీయూసీ),ఎం.డి.రజాక్(వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి),ఎ.ఉపేందర్ బాబు (జనరల్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.అధికారులు,బిసి ఓబిసి సంఘాల సభ్యులు,ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.

# శ్రీ లోకమాత పోచమ్మ తల్లి పున: ప్రతిష్టాపన

కొడిమ్యాల, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర ) కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ లోకమాత పోచమ్మ తల్లి పున: ప్రతిష్టాపనల కార్యక్రమాలలో భాగంగా శనివారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు
అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ లోకమాత కొడిమ్యాల ఊల్లెపోచమ్మ తల్లిచల్లని దీవెనలు ఉండాలని భక్తుల ఆకాంక్షలు నెరవేర్చి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లోకమాత పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీ అధ్యక్షులు రాచకొండ చంద్రమోహన్ అతిధులకు శాలువాలతోసన్మానించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు జీడిగే సాయికుమార్, మాజీవీజ్ఞ్ సి లు సురుగు శ్రీనివాస్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, చింతలపల్లి మాజీ సర్పంచ్ మల్యాల మహిపాల్,పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుఖూర్, దీకొండ చంద్రశేఖర్, చెన్నసరేందర్,మల్లేశం, జలంధర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లు విడుదల

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు హాల్‌టికెట్లు వెంట తీసుకురావడం తప్పనిసరి అని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూళ్లలో 2026 – 27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి మరియు 7 నుండి 10 తరగతుల మిగిలిన సీట్ల భర్తీకి నిర్వహించే ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఏప్రిల్ 19న జరిగే పరీక్షల్లో 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10 తరగతుల అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, జన్మతేది లేదా మొబైల్ నంబర్ ద్వారా హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి హాల్‌టికెట్‌తో పాటు అసలు గుర్తింపు కార్డు తీసుకురావాలని స్పష్టం చేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారు శైలజఆగిరెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు ఎస్సీ కాలనీ (పోచమ్మ గుడి) వద్ద గత 30 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించిన వారు, సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కౌన్సిలర్ బండారు శైలజఆగిరెడ్డి తన స్వంత పట్టా భూమిని కేటాయించారు. శనివారం ఈ విషయాన్ని వెల్లడించిన వారు, త్వరలోనే కేటాయించిన ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ వినతి మేరకు పనులు ప్రారంభించబడినట్లు తెలిపారు. అదేవిధంగా రెడ్డి కాలనీలో కొనసాగుతున్న వోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని, అక్కడ కూడా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఈ చర్యలతో విద్యుత్ సరఫరా మెరుగై ప్రజల సమస్యలు పూర్తిగా తగ్గనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పూలే, సావిత్రిబాయికి భారతరత్న ఇవ్వాలి: గొడిసెల శ్రీహరి

బెల్లంపల్లి ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జజ్జరెల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే--పెరియార్--అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షుడు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలేతో కలిసి పూలే దంపతులు భారతదేశంలో బాలికల విద్యకు పునాది వేసి సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలికారని అన్నారు.
విద్య ద్వారా సమాజంలో చైతన్యం, సమానత్వం సాధ్యమని పూలే చూపించిన మార్గం నేటికీ ప్రాసంగికమని పేర్కొన్నారు. అగ్రవర్ణ ఆధిపత్యాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ అనేక అవమానాలను తట్టుకుని బాలికలకు విద్య అందించారని తెలిపారు.
1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి శూద్రులు, అతి శూద్రుల హక్కుల కోసం పోరాడిన పూలే సమాజంలో కుల, మత అసమానతలను తొలగించేందుకు కృషి చేశారని వివరించారు. గులాంగిరి వంటి రచనల ద్వారా ప్రజలకు నిజమైన చరిత్రను తెలియజేశారని చెప్పారు.
ఈ సందర్భంగా పూలే, సావిత్రిబాయి పూలే సేవలను గుర్తించి వారికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని గొడిసెల శ్రీహరి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాడుగురి శాంత చినబాబు, ఉప సర్పంచ్ కొట్రంగి రాజకుమార్, కొట్రంగి రమేష్, రంగ ప్రశాంత్, అక్కు కృష్ణ, గొడిసెల సామి, మాటూరి కృష్ణ, నల్లవెల్లి అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక ది స్కూల్ సంగారెడ్డి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



విజన్ ఆంధ్ర న్యూస్ 12.సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల శ్లోక ది స్కూల్ యొక్క విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా జరిగాయని స్కూల్ డైరెక్టర్ పుల్లూరి ప్రకాష్ గారు తెలియజేశారు
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి ప్రముఖ వైద్యులు సర్జన్ శ్రీ కోనేటి శ్రీధర్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే జరపడమనేది వారిని మరింత ప్రోత్సహించినట్టు అవుతుందని పాఠశాలలోని విద్యార్థులందరూ చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొని భగవద్గీత శ్లోకాలు కూడా పాటించడం అనేది చాలా అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. అసన్ గారు తెలియజేస్తూ శ్లోక ది స్కూల్ విద్యార్థులు చదువులోనే కాకుండా మిగతా కళారంగాల్లో కూడా రాణిస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి మున్సిపాలిటీ 33వ వార్డ్ కౌన్సిలర్ శ్రీ విస్లావత్ రవీందర్ గారు మాట్లాడుతూ ఒక సంవత్సరంలోనే శ్లోకా ది స్కూల్ ఎంతో అభివృద్ధి చెంది విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. మరో అతిథిగా విచ్చేసినటువంటి ఇస్కాన్ సంస్థ మేనేజర్ విభీషణ్ దాస్ గారు వివరిస్తూ శ్లోక విద్యార్థులు భగవద్గీత శ్లోకాలు చదవడంలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని అభినందించారు. శ్లోక స్కూల్ ప్రిన్సిపల్ పవిత్ర రెడ్డి, చందన రెడ్డి, శ్వేతా పల్లె, సీమ, వైశాలి, మొదలగు టీచర్లు విద్యార్థుల పేరెంట్స్, పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ వందన సమర్పణ గావించారు.

# విద్యా విప్లవానికి పునాది వేసిన పూలేకు భాజపా నివాళులు.



చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు అందరికీ ఆదర్శం అని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, జిల్లా యువ నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన పూలే గొప్ప సామాజిక సంస్కర్తగా, విద్యోద్యమ పితామహుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. మహిళా విద్య, దళితుల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమని వివరించారు. కుల వివక్ష నిర్మూలన కోసం 1873లో సత్యశోధక సమాజ్ స్థాపన ద్వారా సమాజంలో న్యాయం, సమానత్వం విస్తరించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వారి హక్కుల సాధనకు ఆయన గళం ఎత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, పూలే ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగినవని తెలిపారు. ఆయన చూపించిన మార్గంలో నడవడం ద్వారానే సమానత్వం, న్యాయం కలిగిన సమాజాన్ని నిర్మించగలమని సూచించారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కౌన్సిలర్లు పెద్దోళ్ల దయాకర్, అత్తెల్లి మనిషా, కరికే మీనాక్షి, నాయకులు అగ్రపల్లి అశోక్, గోటూరి జై శంకర్ గౌడ్, జై సింహా రెడ్డి, వడ్డేగని, సత్యనారాయణ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, అభిలాష్ బాబు, అభిషేక్ రెడ్డి, దామోదర్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను పట్టించుకోని ప్రభుత్వం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అభిబ్ పాషా

బెల్లంపల్లి ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర తాండూర్ మండల కేంద్రంలోని ఐవి ఫ్లైఓవర్ కింద బి.ఆర్.టి.యు మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అభిబ్ పాషా ఆధ్వర్యంలో తాండూర్ మండల ఆటో యూనియన్ (330/2022) సభ్యులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వ కాలంలో అమలులో ఉన్న రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని రద్దు చేయడం అన్యాయమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 120 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ, ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. మరోవైపు, ఆర్టీసీ కార్మికుల పరిస్థితి విషయంలో ప్రభుత్వ నేతల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. సింగరేణి, ఆర్టీసీ కార్మికులకు భారీ ప్రమాద బీమా పథకాలు ప్రకటిస్తున్న ప్రభుత్వం, ఆటో కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాన డిమాండ్లు:
చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా
ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు
నెలకు రూ.15,000 ఆర్థిక సహాయం ప్రతి మండల, పట్టణ కేంద్రంలో ఆటో భవనాలు ఏర్పాటు ట్రాఫిక్ చలానాలు తగ్గింపు ఫైనాన్సర్ల ఆగడాలపై కఠిన చట్టాలు ఈ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, సంక్షేమ బోర్డు బిల్లు తీసుకురాకపోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

# పూలే ఆశయాలే సమ సమాజానికి మార్గం: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): మనం స్మరించుకుంటున్నది వ్యక్తిని కాదు, ఒక సామాజిక విప్లవాన్ని అని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారాలో జన్మించిన పూలే భారత సమాజానికి నూతన దిశ చూపారని తెలిపారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన అజ్ఞాన నిర్మూలనకే జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. 1848లో సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టి సామాజిక మార్పుకు పునాది వేశారని అన్నారు. తీవ్ర ప్రతిబంధకాలను ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా విద్యా విస్తరణకు కృషి చేశారని గుర్తుచేశారు. 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించి కులవ్యవస్థ నిర్మూలన, అంటరానితనం నివారణకు పాటుపడ్డారని తెలిపారు. వితంతు పునర్వివాహాలు, అనాథ శిశువుల సంరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. 'గులాంగిరి' వంటి రచనల ద్వారా సామాజిక అసమానతలపై పోరాటం సాగించారని, ప్రజల చైతన్యానికి మార్గం చూపారని చెప్పారు. 1888లో ప్రజలు ఆయనను మహాత్ముడిగా గౌరవించారని గుర్తుచేశారు. విద్య, సమానత్వం కోసం పూలే దంపతులు చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాల సాధనకే నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, మంగలి కళ్యాణియాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, నాయకులు ఆగిరెడ్డి, డివిఆర్, గోనే ప్రతాప్ రెడ్డి, లొంక శ్రీనివాస్ గౌడ్, కర్నే శివప్రసాద్, జహంగీర్, గంగి యాదయ్య, రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మల్గారి కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, పడాల రాములు, ప్రభాకర్ పాండు యాదవ్, గండు రవి, అజీజ్ (లియాకత్), ఎల్లన్న, మహమ్మద్ ఖదీర్ హుస్సేన్, పాస్టర్ యాదయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 14 సంవత్సరాలు నిండిన బాల బాలికలు ఎచ్ పి వి. వ్యాక్సిన్ వేసుకోవాలి

### - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక

గద్వాల ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆదేశాల మేరకు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప ఆధ్వర్యంలో ప్రతి రోజు ఎంసీహెచ్ సెంటర్ నందు ఎచ్ పి వి. వ్యాక్సిన్ వేస్తున్నారని ఇట్టి అవకాశాన్ని 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరంలో ఉన్నా బాల బాలికలందరు ఉపయోగించుకోవాలని, వచ్చేటప్పుడు ఆధార్ కార్డు తల్లిదండ్రులతో కన్సల్ట్ ఫామ్ తీసుకొని రావాల్సిందిగా మెడికల్ ఆఫీసర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్యామ్సుందర్, ఎం సి హెచ్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, ఏ ఎన్ ఎం ఎస్, గ్రేస్, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరివ్-అలీవ్2026 కార్యక్రమాలను జయప్రదం చేయాలి

### -జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

కొత్తగూడెం ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరివ్ అలివ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు,ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఎరివ్ అలివ్ –2026 లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు.స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు.హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు,మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**కార్యక్రమాల వివరాలు....**

మొదటి రోజు 13వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు,యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం. రెండవ రోజు14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం. మూడవరోజు15వ తేదీ బుధవారం స్కూళ్ళు,కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.స్కూళ్ళు,కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులు నిర్వహించడం.నాల్గవ రోజు 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు,యూనిఫామ్ మరియు ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం.5వ రోజు 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స,స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం.6వ రోజు 18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం,ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహిస్తారు.జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత,ప్రజలు,వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

## బీసీ సమాజ్ అద్వర్యంలో జన్మదిన వేడుకలు



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదిన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్, మున్సిపల్ కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ ,జాక్ నాయకులు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘ నాయకులు ఆశన్న ముదిరాజ్, బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ,మేదరి సంఘం నాయకులు ఆంజనేయులు, వివిధ కుల సంఘ నాయకులతో కలిసి పద్మావతి కాలనీ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులు అర్పించడం జరిగింది.

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమలతో నివాళులర్పించిన పోచారం.

### అవార్డు పొందిన ఆసుపత్రి వైద్యులను అభినందించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి......

బాన్సువాడ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర). జ్యోతిరావు పూలే చిత్రపటానికి శనివా1రం పూల మాల తో నివాళులర్పించిన పోచారం. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భం గా బాన్సువాడ పట్టణ కేంద్రం లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశాని కి ముఖ్య అతిథి గా హాజరైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. మొదట గా ఆసుపత్రి లో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భం గా స్థానిక నాయకుల తో కలిసి మహాత్మ జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల తో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన పోచారం. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఈనెల 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భం గా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర



వ్యాప్తంగా రూరల్ ఏరియా లో అత్యధికంగా సాధారణ డెలివరీలు జరిగిన ఆసుపత్రి గా అవార్డు పొందిన ఆసుపత్రి వైద్యులను, వైద్య సిబ్బందిని అభినందించిన పోచారం. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసి హెచ్ఎస్ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ విజయభాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీమతి విద్య, బాన్సువాడ పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జకోరా--చందూర్--చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తుదిదశకు

# ఖరీఫ్‌కు ముందే నీటి సరఫరా

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పథకం పెద్ద మేలు చేయనుంది. ప్రాజెక్ట్ పనులు వేగంగా పూర్తి దశకు చేరుకున్నాయని, ఇప్పటికే లిఫ్ట్ వ్యవస్థపై ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించామని మంత్రి వెల్లడించారు. ఆధునిక పంప్ హౌస్‌లు, పైప్‌లైన్‌లు, కాలువల నెట్‌వర్క్‌తో నీటి పంపిణీ వ్యవస్థను సమర్థంగా రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్ట్ అమలుకు వేగం తీసుకొచ్చిందని, పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల పనులను పూర్తి చేసి రైతులకు ప్రత్యక్ష లాభాలు చేకూర్చడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కొత్త ఆయకట్టు సాగులోకి రానుండటంతో పాటు, ఉన్న సాగుభూములకు స్థిరమైన నీటి సరఫరా లభించనుంది. అదనంగా చెరువుల నింపుదల, భూగర్భ జలాల పెరుగుదలకు కూడా ఇది తోడ్పడనుంది. కొద్ది వారాల్లో ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించి, ప్రాంతీయ రైతులకు అంకితం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు

కొడిమ్యాల,ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు అంబేద్కర్ సంఘాల నాయకులు కొత్తూరి స్వామి ఎలగుర్తి రవి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కుల నిర్మూలన కోసం అణగారిన వర్గాల కోసం మహిళలు హక్కుల కోసం వారు చదువుకోలేని పరిస్థితుల్లో అందరూ చదువుకొని అన్ని రంగాల్లో ముందుండాలని అందరికీ సమాన హక్కు ఉండాలని సొంతంగా పాఠశాలలు నిర్మించి మహిళలకు విద్యను అందించిన మహోన్నత సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పర్ల పెల్లి ప్రసాద్ రామకృష్ణ పురం సర్పంచ్ నేరళ్ల మహేష్ కొల్లాపురం రమేష్ పార్లపల్లి ప్రభుదాస్ చిట్టి పాక రమేష్ పర్లపెల్లి అఖిల్ మహంకాళి గంగ రాజం రామంచ లక్ష్మణ్ కొత్తూరు శంకర్ పెంట మల్లేశం కొత్తూరు సతీష్ లింగంపల్లి శంకర్ కట్ల స్వామి లింగంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# గొప్ప సంఘసంస్కర్త, మహనీయుడు జ్యోతి బా పూలే.

అందోల్ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)గొప్ప సంఘసంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు జ్యోతి బా మహాత్మ పూలే అని అప్పాజీ పల్లి సర్పంచ్ గంధాలి రవి కొనియాడారు. మహాత్మ పూలే జయంతి సందర్భంగా శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు పోరాడిన వీరుడన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని , మహిళలకు విద్య అందించేందుకు కృషి చేయడంతో పాటు, మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తిని పేర్కొన్నారు. జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన బాటలో నడవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ ,ప్రసాద్, దుర్గ ప్రసాద్, సాయిబాబా, జ్ఞానేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఎం ఆర్ ఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ఆర్.కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, స్థానిక పంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పశువైద్య అధికారి ఠాగూర్, మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహారాజు, మండల హౌసింగ్ శాఖ అధికారి ఉదయ్ కిరణ్, సిడిపిఓ రేవతి, సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, బాబోయ్ పద్మ, గుండి బాబురావు, శర్ప నాగమణి, మంగమ్మ, కిషోర్, సరోజ, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, పూలపల్లి సుధాకర్ రెడ్డి, చల్లా వెంకటనారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ నిమ్మల హరీష్ యాదవ్, పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, తిరుపతి చంటి, బెల్లంకొండ రామారావు, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్ రావు, రహీం ఖాన్, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చెంచలపు శ్రీనివాస్ రావు, చిప్పా రాజు, చిర్ర నాని, ఆర్పీ, రాజు, దాసరి సాంబ, బోనం నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిజాంపేట్ నూతన అంబేద్కర్ సంఘం ఏర్పాటు

## అధ్యక్షుడిగా మేకల బాలకృష్ణ.. ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్ ఎంపిక

## - సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కమిటీ సభ్యులు



నిజాంపేట్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా “నూతన అంబేద్కర్ సంఘం” కొలువుదీరింది. రానున్న బాబాసాహెబ్ 136వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నిజాంపేట్ వాసులు ఏకగ్రీవంగా ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఈ నేపథ్యంలో అధ్యక్షుడిగా మేకల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో సామాజిక సమతుల్యత కోసం, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి (ఖూ=) ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, ఏప్రిల్ 14న జరగనున్న అంబేద్కర్ 136వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం కొలన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మేకల బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్‌లను శాలువాలు కప్పి అభినందించారు. అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామాన చాటిచెప్పాలని, యువత బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు మరియు అంబేద్కర్ సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

చర్ల, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర): జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలని మచ్చ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు తెలియచేశారు శనివారం సామాజిక అంతరాలపై పోరాడిన విప్లవకారుడు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు, శనివారంనాడు బీ ఎస్ రామయ్య భవన్ లో జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు, పూలే చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడి ,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప నాయకుడని కొనియాడారు,

సమాజంలో ఒక వర్గం మరొక వర్గాన్ని దోచుకోవడాన్ని వ్యతిరేకించారు,పూలే తన ‘గులాంగిరి’ పుస్తకంలో, కుల వ్యవస్థ అనేది కేవలం ఒక సామాజిక ఆచారం మాత్రమే కాదని, అది అట్టడుగు వర్గాల (శూద్రులు మరియు అతిశూద్రుల) శ్రమను దోచుకోవడానికి నిర్మించబడిన ఒక పకడ్బందీ వ్యవస్థ అని వివరించారన్నారు,ఉత్పత్తిలో భాగస్వాములైన రైతులు మరియు కార్మికులు దోపిడీకి గురవుతున్నారని ఆయన ఆనాడే గుర్తించారన్నారు,భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు పూలే కేవలం ఆధ్యాత్మిక సంస్కర్త మాత్రమే కాదు, ఆయన ఒక రైతు పక్షపాతి. అప్పటి జమీందారీ మరియు భూస్వామ్య వ్యవస్థలో రైతులు పడుతున్న ఇబ్బందులను, వడ్డీ వ్యాపారుల దోపిడీని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ‘రైతు కొరడా’ అనే గ్రంథంలో రైతుల ఆర్థిక స్థితిగతులను విశ్లేషిస్తూ, వారి విముక్తి కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు,మార్క్సిజం ప్రపంచ వర్గ పోరాటాల గురించి వివరిస్తే పూలే భారత దేశంలో లోని కుల,వర్గ సమస్యల పై పోరాటాలను నిర్మించాడన్నారు,

అదేవిధంగా విద్యా విప్లవం - చైతన్యానికి మార్గమని పూలే నమ్మారన్నారు, అణగారిన వర్గాలకు మరియు మహిళలకు విద్యను దూరం చేయడం అనేది వారిని బానిసలుగా ఉంచడానికి పాలక వర్గాలు చేసిన కుట్రగా ఆయన భావించారు. విద్యావంతులైన శ్రామిక వర్గం మాత్రమే విప్లవం తీసుకురాగలదని ఆయన విశ్వసించారన్నారు, పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలన్నారు, 1873లో ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అణచివేతకు గురవుతున్న వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చిందన్నారు, ఇది మతపరమైన ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ, మానవులందరూ సమానమే అనే సూత్రాన్ని ప్రచారం చేసింది. దళిత, బహుజన మరియు వెనుకబడిన వర్గాల ఏకీకరణ ద్వారా సామాజిక మార్పును ఆశించడం అనేది వర్గ పోరాట స్ఫూర్తికి ప్రతిరూపమని తెలిపారు

మహిళా విముక్తి మరియు సమానత్వం

లింగ వివక్షను కూడా పూలే ఒక రకమైన అణచివేతగానే చూశారన్నారు. స్త్రీలు విద్య నేర్చుకోవడం ద్వారానే తమ హక్కుల గురించి పోరాడగలరని నమ్మి, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. పితృస్వామ్య వ్యవస్థను విమర్శించడం ద్వారా ఆయన ఆధునిక సామాజిక న్యాయ పోరాటాలకు పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు మచ్చ రామారావు,తోటమల్ల రమణమూర్తి,ఎడెల్లి గణపతి, మచ్చ వీరభద్రం,కొంగూరు రమణ,కొంగూరు సత్యం,తోటమల్ల విజయ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి.నవీన్,బందెల చంటి, దొడ్డి హరి నాగవర్మ,ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, గణేష్ ఆటో యూనియన్ అద్యక్షులు పామర్ బాలాజీ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు షారోని, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకురాలు వరదల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే



స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర) : బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళల విద్య కోసం పోరాటం చేశారని తెలిపారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



కొత్తగూడెం ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : కొత్తగూడెం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో రామవరం రామచంద్ర కాలేజ్ పార్క్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆకునూరి కనకరాజు, బొంకురి పోశం,హరి సింగ్,రమణ, మొయినుద్దీన్, నజీర్, మద్దికుంట గణేష్,వెంకటేశ్వర్లు, కుమ్మరి శ్రీను, అశోక్‌ల, వలిపీ రెడ్డి ఈశ్వర్,పురుషోత్తం,మాతంగి దివ్య,గడ్డం రాజశేఖర్,సాయి,డప్పు కుమార్,బాబురావు,ఆర్ కొమరయ్య పాల్గొన్నారు.

## పూలే ఆశయాలతోనే సామాజిక మార్పు సాధ్యం: దాసరి శ్రీనివాస్

పెన్ పహాడ్, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) : అణగారిన వర్గాల విద్యా ప్రదాత, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పెన్ పహాడ్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి బి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, నిరక్షరాస్యత నిర్మూలనలో వెలుగులు నింపిన అక్షర జ్యోతిగా పూలే చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. సమాజంలోని అసమానతలను తొలగించి, విద్య ద్వారా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గుడే పూరి రవి, మొలుగూరి నాగేంద్రబాబు, గండికోట లింగస్వామి, వగ్గు ప్రవీణ్, దండంపెల్లి సైదులు, కంచి మిదున్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో సామాజిక చైతన్యానికి ప్రధముడు మహాత్మ జ్యోతిరావు పూలే

### - కొల్లాపూర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన అర్పించిన బీఎస్పీ పార్టీ నాయకులు

కొల్లాపూర్ ఏప్రిల్ 11 : (విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి అధ్యక్షతన మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా బీఎస్పీ నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పి కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ, భారతదేశంలో కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురైన దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చదువు కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సమాన హక్కులు మనుగడలో మార్పులు ఒక విద్యతోనే సాధ్యమని గ్రహించి పూలే ప్రతి ఒక్కరికి విద్యను అందించాలన్న భావనతో మొదటగా తన భార్యకు విద్యను నేర్పించి మహిళా పాఠశాల ప్రారంభించి అణగారిన వర్గాల విద్య కోసం నిరంతరం శ్రమించిన గొప్ప మానవత వాది అని అన్నారు. అలాగే ప్రపంచ మేధావిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానానికి పునాది జ్యోతిరావు పూలే నని తెలుపుతూ నేడు మనమంతా నాటి



మహనీయులు సాహో మహారాజ్, పెరియార్, నారాయణగురు కాన్షీరాం మహనీయుల ఆశయాలను పాటించకపోవడం వలన దేశంలో బలహీన వర్గాలు ఇంకా వెనుకబడి ఉన్నారని తెలిపారు. నేటి యువకులు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల కోసం పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, కోశాధికారి ప్రశాంత్, రామకృష్ణ, బాలు, మధు గోపాల్, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమే లక్ష్యం: ఘనంగా “ఐ క్యాబ్స్” ఈవీ సర్వీసెస్ ప్రారంభం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకుని, ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శనివారం చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ గ్రౌండ్స్‌లో “ఐ కార్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్” (× ఋఎం) ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఈవీ (జుఎ) వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, వాహనాలకు జెండా ఊపి సేవలను అధికారికంగా ప్రారంభించారు.

**15 ఏళ్ల నమ్మకం.. ఇప్పుడు సరికొత్త టెక్నాలజీతో..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. “ఐ కార్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్” గత 15 ఏళ్లుగా 100కు పైగా కార్పొరేట్ కంపెనీలకు అద్భుతమైన సేవలు అందిస్తోందని కొనియాడారు. కాలుష్య రహిత సమాజం కోసం ఎలక్ట్రిక్ వాహనాలను తమ సంస్థలో చేర్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వడం గొప్ప పరిణామన్నారు. ఉద్యోగులకు సురక్షితమైన, సమయపాలనతో కూడిన ప్రయాణాన్ని అందించడంలో ఈ సంస్థ ముందంజలో ఉండాలని



ఆయన ఆకాంక్షించారు.

**పాల్గొన్న నేతలు, సంస్థ ప్రతినిధులు:**

పర్యావరణ హితం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సంస్థ ఫౌండర్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్ తో పాటు సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అణగారిన వర్గాల విద్యా ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే

### సిపిఐ ఆధ్వర్యంలో పూలే 200వ జయంతి వేడుకలు

### బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చదువును అందించిన తొలి దార్శనికుడు: జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): దేశంలోని అణగారిన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మొట్టమొదటగా చదువును అందించిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కొనియాడారు. జగద్గిరిగుట్టలోని సిపిఐ కార్యాలయం వద్ద పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి సిపిఐ నాయకులు మరియు వివిధ ఉపకులాల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

**అక్షర యుద్ధం చేసిన విద్యా వీరుడు:**

ఈ కార్యక్రమంలో ఉమా మహేష్ మాట్లాడుతూ, 200 ఏళ్ల క్రితం చదువు కేవలం అగ్రవర్ణాలకే పరిమితమైన రోజుల్లో, సామాన్య మాలి (ముదిరాజ్) కుటుంబంలో పుట్టిన పూలే.. విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించారని తెలిపారు. మిషనరీ పాఠశాలలో విద్యనభ్యసించిన ఆయన, తొలుత తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి, ఆమెను దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా అందరికీ అక్షర జ్ఞానాన్ని పంచిన గొప్ప దంపతులు పూలే దంపతులని ప్రశంసించారు.

**అంబేద్కర్ గురువు.. శివాజీ చరిత్రను వెలికితీసిన దార్శనికుడు:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సైతం పూలేను తన గురువుగా స్వీకరించారంటే, పూలే సామాజిక విప్లవం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను వెలికితీసి, మొదటిసారిగా శివాజీ జయంతిని నిర్వహించిన ఘనత పూలేదేనని పేర్కొన్నారు. కింది కులాలకు చదువు చెప్పవద్దని రాళ్లతో దాడులు చేసిన వారికి కూడా, తిరిగి విద్యనే నేర్పిన గొప్ప సంస్కారం పూలేది అని కొనియాడారు.

**యువత వాస్తవ చరిత్రను తెలుసుకోవాలి:**

నేడు మతం, కులం పేరుతో జరుగుతున్న రాజకీయాల వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో యువత గమనించాలని ఉమా మహేష్ పిలుపునిచ్చారు. అవాస్తవాలతో యువత తప్పుదారి పట్టవద్దని, వాస్తవ చరిత్రను తెలుసుకున్నప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ఎన్ఎస్ యూఐ మాజీ కార్యదర్శి సాయి పంతుల, దళిత సంఘం నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట, తెలంగాణ కళాకారుడు మా పల్లె శంకర్, మహిళా సంఘం అధ్యక్షురాలు హైమావతి పాల్గొన్నారు. వీరితో పాటు రజక సంఘం నేతలు విటల్, రాజు, సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శ్రీనివాస్ చారి, నగేష్ చారి, యాదవ సంఘం నాయకులు సత్యనారాయణ, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, జానకిరామ్, నరసింహ ముదిరాజ్, సహదేవరెడ్డి, యువజన నాయకులు కీర్తి, సిపిఐ నాయకులు ఇమామ్, నరసయ్య, రవి, యాదగిరి తదితరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

# రిలే నిరహార దీక్షకు మద్దతు

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీలో ఐ టి సి పి ఎస్ పి డి లో కాంటాక్ట్
కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే యజమానంపై ఉద్యమిస్తామని సారపాక మాజీ సర్పంచ్ ధారావత్ చందు నాయక్ హెచ్చరించారు కాంటాక్ట్ కార్మికుల నిరాహార దీక్షకు ఐ ఆయన మద్దతు ప్రకటించారు

16 వ రోజు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల JAC ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దతుగా సారపాక మాజీ సర్పంచ్ ధారావత్ చందు నాయక్ గారు ఐటీసీ BRTU అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి గారు కొమ్మూరి రవీంద్రనాధ్ గారు

పోలినేడి శ్రీనివాసరావు గారు దీమీ జనరల్ సెక్రటరీ దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలియచేశారు ఈ సందర్భంగా చందు నాయక్ గారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం చేస్తున్న ఈ దీక్షకు తమ పూర్తి మద్దతు ఉంటుంది కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదు అని తెలియచేసి ఈ రోజు దీక్ష లో పాల్గొనా వారికి నిమ్మరసం ఇచ్చి ఈ రోజుకు దీక్ష ను విరమింపచేశారు ఈ కార్యక్రమం లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జీూజ కన్వీనర్ పాటి సోమిరెడ్డి గారు,కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి గారు,ఆకినీ సర్వేశ్వర రావు గారు, ఝుషి సభ్యులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర చలివేంద్రంను ప్రారంభించిన ఎస్సై శ్రీనివాసరావు

అలంపూర్ ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేసవికాల తీవ్రతను ఉద్దేశించి సామాజిక బాధ్యత లో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. పూజ కార్యక్రమం అనంతరం స్థానిక అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.



# సోషల్ మీడియాలో వైరల్ గా డాక్టర్ విక్రాంత్ సింగ్

## "మందుల కంటే మాటలే ఎక్కువ పనిచేస్తాయి" - - డా. విక్రాంత్ సింగ్ ఠాకూర్

మర్పల్లి ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లు యాజమాన్యం కలిసి రోగుల నుండి డబ్బులు ఎలా గుంజాలని ఆలోచిస్తూ అవసరంలేని స్కానింగ్లు ఖరీదైన మందులను కొనుగోలు చేయించి పేదవాడి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ తరుణంలో ప్రజలకు కేవలం తన మాటలతో రోగం నయమవుతుందని రోగులకు ధీమా కల్పిస్తున్న గొప్ప డాక్టర్ విక్రాంత్ సింగ్ ఠాకూర్ . ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో తన వీడియోలు వైరల్ గా మారడంతో రోగులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలి వెళ్తున్నారు. కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యూరోఫిజిషియన్ డా. విక్రాంత్ సింగ్ ఠాకూర్ తన వైద్య విధానంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ట్రైమ్ న్యూరో కేర్ హాస్పిటల్‌లో సేవలందిస్తున్న ఆయన, పేషెంట్ల నమ్మకాన్ని గెలుచుకోవడంలో తనదైన శైలిని ఏర్పరుచుకున్నారు. ఇటీవల ఒక ప్రముఖ న్యూస్ ఛాన లో డా. విక్రాంత్ మాట్లాడుతూ, "పాపులారిటీ కోసం నేను ఏదీ ప్రత్యేకంగా చేయలేదు. సత్యం, ధర్మం, దైవం మీద నమ్మకం ఉంటే మన పని మనల్ని ముందుకు తీసుకెళ్తుంది" అని చెప్పారు.

పేషెంట్లతో ప్రేమగా మాట్లాడటం, అవసరమైతే గట్టిగా హెచ్చరించడం తన విధానమని తెలిపారు. "నమ్మకం ఉంటే సగం రోగం తగ్గిపోతుంది. మిగతా సగం మందులతో తగ్గుతుంది" అని చెప్పారు. ఇప్పటి జీవన విధానం వల్లే బీపీ, షుగర్, పక్షవాతం, కీళ్లవాతం, స్ట్రోక్స్ వంటి వ్యాధులు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఆహారం, నిద్ర, అలవాట్లు సరిచేసుకుంటే చాలా వ్యాధులు నివారించవచ్చని సూచించారు.



మందులు వాడటంలో పేషెంట్లు క్రమశిక్షణ పాటించినా, జీవన విధానాన్ని మార్చుకోవడంలో వెనుకబడుతున్నారని చెప్పారు. అయినప్పటికీ తన సూచనలను కొంతమంది ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. ఇతర డాక్టర్లతో ఎటువంటి పోటీ లేదా అసూయ లేదని, అందరూ తనకు అన్నదమ్ముల్లాంటి వారేనని స్పష్టం చేశారు.

పేషెంట్ల రద్దీ పెరగడంతో కొంత ఇబ్బంది ఎదురవుతున్నా, త్వరలోనే ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ వ్యవస్థ తీసుకురానున్నట్లు తెలిపారు. "దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి పేషెంట్‌ను నయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను" అని డా. విక్రాంత్ చెప్పారు. ఒక 15 రోజులు ఓపిక పడితే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అప్పుడు ఆన్లైన్లో అపాయింట్మెంట్ లభిస్తుందని ఆయన పేషెంట్లకు విజ్ఞప్తి చేశారు

# పెట్రోంచలకలో ఘనంగా జల్ మహోత్సవ్

టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 11 : టేకులపల్లి మండలం పెట్రోంచలక గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు అయిన జల్ మహోత్సవ్, హర్ ఘర్ జల్, జల్ అర్పణ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడాయి. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే కేంద్ర ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా తెలియజేశారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా అందించడం వల్ల గ్రామాల్లో ఆరోగ్యం, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి నీరు అందించడం కేవలం పథకం కాదు, ప్రజల ఆరోగ్యం మరియు అభివృద్ధికి బాట వేస్తున్న మహత్తర కార్యక్రమం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, గ్రామ



పెద్దలు, మహిళలు మరియు యువత భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సొమ్ము ఒకరిది. సోకు మరొకరిది...

## విగ్రహ దాత మాజీ ఎమ్మెల్యే రసమయి...
## మొదటి గ్రామ మహిళ దళిత సర్పంచిని నేనే...
## మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ ప్రమేయం తోటే ఆహ్వానం లేదు..
## మాజీ సర్పంచ్ రజిత లక్ష్మణ్ ఆవేదన...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 11) : సొమ్ము ఒకరిది సోకు మరొరిది. అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కొనుగోలు చేసి అందజేశారు. మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో మా గ్రామంలో, దళిత వర్గంలో కలగజేసుకొని, రాజ్యాంగేతర శక్తిగా మండలంలో వ్యవహరిస్తూ హుకుం జారీ చేయడంతో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానించకుండ, తనను అవమానించారని, చింతగుట్ట గ్రామ మొదటి సర్పంచ్, దళిత బిడ్డ ఆడెపు రజిత లక్ష్మణ్ బోరున విలపించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, శనివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. చింతగుట్ట గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నాటి ఎమ్మెల్యే నేటి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సొంత ఖర్చులతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొనుగోలు చేసి అందించారని, తాడికల్ గ్రామపంచాయతీ పరిధిలో నాడు ఉన్న నేటి చింతగుట్ట గ్రామపంచాయతీకి మొదటి సర్పంచ్ ఎన్నికల్లో చింతగుట్ట గ్రామం ఎస్సీ మహిళా రిజర్వు కావడంతో, విద్యావంతురాలైన తనను గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, అక్కున చేర్చుకొని సర్పంచ్ గా గెలిపించారని గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని తన శాయశక్తుల అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లాలని, గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కోరడంతో సొంత ఖర్చులతో కొనుగోలు చేసి గ్రామంలో భూమి పూజ కూడ చేయడం జరిగిందని, ఈ నెల 9న చింతగుట్ట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ శిలాఫలక పై తమ పేరును పెట్టుటకు గ్రామ సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, దళిత సోదరులు, దళిత సంఘాల నాయకులు, ముందుకు వచ్చిన, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస గౌడ్ కలగజేసుకొని, మాజీ సర్పంచ్ రజిత, మాజీ ఎమ్మెల్యే రసమయి పేర్లను శిలాఫలకాలపై పెడితే, తమ నేత మానకొండూర్ ఎమ్మెల్యే దళిత బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ను తప్పుదోవ పట్టించి విగ్రహావిష్కరణ ఎన్నడూ లేని విధంగా హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో , కేశవపట్నం, సైదాపూర్ ఎస్సైల ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు మందోబస్తు నడుమ మండల దళిత సంఘ నాయకులు హాజరుకాకుండా నిరంకుశంగా వ్యవహరించి భక్తిని శ్రీనివాసగౌడ్ ఆవిష్కరణ చేసి తనను అవమానించారని రజిత బోరునా విలపించారు. వారం రోజుల్లోపు తమ శ్రమను గుర్తించి విగ్రహ దాత మాజీ ఎమ్మెల్యే రసమయి పేరు, మొదటి సర్పంచిగా, దళిత బిడ్డగా ఆడబిడ్డగా, విగ్రహ నిర్మాణం కోసం చేసిన కృషి నీ గుర్తించి, శిలాఫలకాలపై తమ పేర్లు చెక్కియాలని డిమాండ్ చేశారు లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైన అంబేద్కర్ అందరివాడు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ తమ దళిత వర్గంలో కలగజేసుకొని, తనను అవమానించారని, దళిత సోదరులకు మరోసారి చేతులెత్తి నమస్కారం చేస్తున్నానని, తనను అవమానిస్తే మన జాతి అవమానానికి గురైనట్టేనని ఇందుకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నిదర్శనమని, దళిత సోదరులు గమనించి ఐక్యంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోయేందుకు కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, మాజీ సర్పంచ్ రజిత లక్ష్మణ్ కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమార్, జడ్పిటిసిలు సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు సమ్మయ్య, భద్రయ్య, నాయకులు శ్రీనివాస్, హనుమంతు, తిరుపతి ,సంపత్, భాస్కర్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనే అణగారిన వర్గాల విముక్తికి మార్గం



## - బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాడాలి: సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర); సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పూలే 199వ జయంతిని పురస్కరించుకుని, షాపూర్ నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. భారతదేశంలో సామాజిక మార్పు కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: విద్యతోనే సాధికారత సాధ్యం

స్త్రీ విద్యకు ఆద్యుడు: మహిళలు, ముఖ్యంగా అణగారిన కులాల బాలికలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించి, వారి కోసం పాఠశాలలను స్థాపించిన ధీశాలి పూలే అని పేర్కొన్నారు. కులరహిత సమాజం: 'సత్యశోధక్ సమాజ్' ద్వారా కుల వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తుచేశారు. సంఘ సంస్కరణలు: వితంతువుల సంక్షేమం కోసం గృహాలను నిర్మించడమే కాకుండా, వారికి పునర్వివాహాలు జరిపించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించారని కొనియాడారు.

సమకాలీన సవాళ్లు – పోరాట ఆవశ్యకత : దేశంలో కుల వ్యవస్థ వేల ఏళ్లుగా పాతుకుపోయిందని, నేటికీ అది ఒక బలమైన ప్రతిబంధకంగా మ మారిందని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక మార్పులు వచ్చినప్పటికీ కులతత్వం ఇంకా కొనసాగడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నాయని, పూలే పోరాట స్ఫూర్తితో ఈ విచ్ఛిన్నకర శక్తులను ఎదిరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పస్సుల అంజయ్య, ఐద్వా మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, సిఐటియు నాయకులు కె. శీను, నర్సింలు, దుర్గా నాయక్, బీరయ్య, శ్రీశైలం, సాధులు తదితరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.



## బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

బెల్లంపల్లి ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్‌కు చెందిన కొల్లూరి శంకర్ కుటుంబానికి శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నెల 7న బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల గ్రామపంచాయతీ పరిధిలోని లంబడి తండా శివారులో ఉన్న చెరువులో ఈతకు వెళ్లిన శంకర్ కుమారుడు కొల్లూరి రాజేష్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

ఈ విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా స్పందించి రూ.17,500 సేకరించారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధులు దామెర విజయ్, ఒద్ది రాజేశం, వసీమ్ లు కలిసి ఆ నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు

## పట్టపగలే వెలుగుతున్న లైట్లు....!

మందమర్రి,ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) ఒకవైపు విద్యుత్ పొదుపుపై ప్రభుత్వం ప్రచారాలు నిర్వహిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. శనివారం మండల కేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్ బస్ షెల్టర్‌లో పట్టపగలే లైట్లు వెలుగుతుండటం దీనికి నిదర్శనం. సూర్యుడు నడినెత్తిపై ఉన్నా బస్ షెల్టర్ లో లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. అటుగా వెళ్లే సిబ్బంది కానీ, అధికారులు కానీ వీటిని పట్టించుకోకపోవడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆటోమేటిక్ స్విచ్‌లు పనిచేయకపోవడమా లేదా సిబ్బంది అశ్రద్ధో మొత్తానికి ప్రజా ధనం, విద్యుత్ శక్తి వృథా అవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి,బస్ షెల్టర్ తో పాటు మున్సిపాలిటీలోని ఇతర ప్రాంతాల్లో పగటిపూట లైట్లు వెలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, పట్టణ పుర ప్రజలు కోరుతున్నారు.



# సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే



తుంగతుర్తి ఏప్రిల్ 11( విజన్ ఆంధ్ర) : అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అన్యాయాలను ఎదుర్కొని, సామాన్య ప్రజలకు విద్య, సమాన హక్కులు అందించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. జ్యోతిబా పూలే ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలు, వారి సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం స్థాపనలో జ్యోతిబా పూలే ఆశయాలు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, తడకమళ్ళ రవికుమార్, మట్టిపెల్లి వెంకట్, ఉప్పల నాగమల్లు, అన్నారం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, సాయికిరణ్, వెంకటేష్, సాయి కుమార్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బాధితుల వినతి – తక్షణ పరిష్కారానికి అధికారులకు మంత్రి ఆదేశం

## - మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బాధితుల వినతి - తక్షణ పరిష్కారానికి అధికారులకు మంత్రి ఆదేశం



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల వాసులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. శనివారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ నేతృత్వంలో వల్లభాయ్ పటేల్ నగర్, ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీల ప్రతినిధులు మంత్రిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.

**అక్రమ జరిమానాలు రద్దు చేయాలి: వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు**

గాజులరామారం సర్కిల్ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్‌లో సుమారు 30 ఏళ్ల క్రితమే అన్ని అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను సైతం మున్సిపల్ అధికారులు 'అక్రమ నిర్మాణాలు'గా పరిగణిస్తూ భారీగా జరిమానాలు విధిస్తున్నారని శ్రీశైలం గౌడ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు.. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సంజనతో ఫోన్‌లో మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఉన్న ఇళ్లకు జరిమానాలు విధించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

నిషేధిత జాబితా నుండి 'ఎం.ఎన్.రెడ్డి నగర్' స్థలాలను తొలగించండి

కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీలో సుమారు 150 కుటుంబాలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలను కూడా శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ ప్రాంతంలోని స్థలాలను 'ప్రోహిబిటెడ్ (నిషేధిత) జాబితా'లో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరితో చర్చించారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అర్హత కలిగిన స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.

**శ్రీశైలం గౌడ్, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు**

తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మంత్రి శ్రీధర్ బాబుకు, తమ పక్షాన నిలిచి పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కి వల్లభాయ్ పటేల్ నగర్, ఎం.ఎన్.రెడ్డి నగర్ కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, శ్రీకాంత్, ప్రతినిధులు శేఖర్, రాము, హరిబాబు, రమణ, రమేష్, సంజీవ్ రావ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు భరోసా: రావుల గంగారెడ్డి

ముధోల్ :ఏప్రిల్ 11:విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా, భవిష్యత్తుపై భరోసాను అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి అన్నారు. శనివారం ఎడ్ బిడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఆయన, లబ్ధిదారులను సన్మానించారు.
మండల కాంగ్రెస్ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ద్వారా నిరుపేదలకు దశాబ్దాల పాటు నిశ్చింతగా ఉండేలా గూడు లభించిందని, ఇది వారికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని తెలిపారు. పేదల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం, ఎలాంటి ఆలస్యం లేకుండా బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయించి, గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించామని రావుల గంగారెడ్డి పేర్కొన్నారు. ప్రతి పేదవాని కల నెరవేరేలా ప్రభుత్వం దిశా నిర్దేశంతో ముందుకెళ్తోందని ఆయన



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే రాష్ట్రంలో పాలన సాగుతోందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రావుల గంగారెడ్డి గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నారాయణ రావు పటేల్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## జిలా కోరులో మహాతా జోతిరావు పూలే జయతి వేడుకలు.

కొతగూడె ఏపిల్ 11 (విజన్ ఆధ) భదాది కొతగూడె జిలా కోరు నదు జరిగిన మహాతా జోతీరావు పూలే 199 వ జయతి వేడుకలను ఘనగా నిరహిచారు.ఈ కారకమలో బార్ పెసిడెట్ కిరణ్ ముదలర్ ఎగికూటివ్ కమిటీ మహిళా రెపజెటేటివ్ మలెల ఉషారాణి,ఇతర సీనియర్,జూనియర్ నాయవాదులు పాలొనారు.

## సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

కొత్తగూడెం ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : కార్పొరేట్ ఎస్‌డిపీసీ విభాగంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వర్తిస్తున్నటువంటి ఎడ్డి వెంకటేశ్వర్లు 04/04/2026 గురువారం రోజున అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఎస్ డ పీసీ డిపార్ట్మెంట్ కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో 41500/- రూపాయలను ఈరోజు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగాఅందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్లు,డి.నారాయణ రెడ్డి,కె. రాజనర్సు, జమేదారులు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి యూనియన్ల ఫిట్ సెక్రటరీలు, ఎస్ అండ్ పిసి సిబ్బంది,ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల విద్యా ప్రదాత జ్యోతిరావు పూలే : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**జీడిమెట్ల, సూరారంలో ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు**

**సమాజ మార్పు కోసం పూలే ఆశయాలను యువత పుణికిపుచ్చుకోవాలి:**

**-బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ పిలుపు**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళా విద్యా విస్తరణకు మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కొనియాడారు. శనివారం జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల బస్ డిపో, సూరారం కాలనీ, తెలుగు తల్లి నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో పాతుకుపోయిన అసమానతలను తొలగించి, విద్య ద్వారానే సాధికారత సాధ్యమని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని గుర్తుచేశారు. ఆయన చూపిన బాటలో నడిచి సమాన హక్కుల కోసం, విద్యాభివృద్ధి కోసం నేటి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోళ్ల రాజు గౌడ్, కార్యదర్శి ముద్దా మహేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం పూలే దంపతులు చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పోలే శ్రీకాంత్, దుండిగల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రభాకర్, యూసుఫ్, ఏవి శేషాచారి, శ్రీనివాస్ రెడ్డి,

# పెంట్లవెల్లి మండలంలో రెచ్చిపోతున్న ఇస్కాసురులు

**- పేరుకే జిల్లా స్థాయి అధికారుల ప్రెస్ మీట్‌లు**

**- పర్మిషన్లు పొందకుండానే పగలు రాత్రి తేడా లేకుండా రోడ్లపై పరుగులు పెడుతున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లు?**

**- అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వ ఖజానాకు తూట్లు!**

**- నిద్రమత్తులో మైనింగ్ ,రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు?**

**- ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచుతూ ఇసుకను నూతన ఇండ్లకు అందించండి అంటున్నా, మండల ప్రజలు!**




కొల్లాపూర్ ఏప్రిల్ 11 : (విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూలు జిల్లాలోని పెంట్లవెల్లి మండలంతో పాటు మండల కేంద్రంలో ఉన్న వివిధ గ్రామాల్లో పగలు రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణాను ఇస్కాసురులు యదేచ్ఛగా సాగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. పెంట్లవెల్లి, కొండూరు, జటప్రోలు గ్రామాలలో ఉన్న వాగు ల, అలాగే కృష్ణానది ల నుంచి జెసిపిల సహాయంతో అక్రమ ఇసుక ను పెద్దపెద్ద కుప్పలుగా డంపు చేసి రాత్రి పగలు వేళలో అక్రమంగా ట్రాక్టర్ల తరలింపు బహిర్గతంగా జరుగుతుంది అన్న ఆరోపణలు ఆయా గ్రామాల మండల ప్రజల నుండి కూడా బలంగా వినిపిస్తున్నాయి.పరిస్థితి లోతుగా చూస్తే పెంట్లవెల్లి, కొండూరు, జటప్రోలు వాగుల నుండి జెసిపిలతో ఇసుకను తొవ్వి ట్రాక్టర్ల ద్వారా పగలు రాత్రిపూట పెంట్లవెల్లి మండలంలోని వివిధ గ్రామాలకు అలాగే వనపర్తి జిల్లా కు చెందిన చిన్నంబావి మండలానికి పదుల సంఖ్యలో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వ ఆన్‌లైన్ పర్మిషన్లు లేవని , ఒక ట్రాక్టర్ ఇసుకను 3,500--6,000 రూపాయల మధ్య అధిక రేటుకే ప్రజలకు విక్రయిస్తు "మూడు పువ్వులు--ఆరు కాయలుగా" తమ వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుందని, ఇసుక వ్యాపారంతో పెద్ద మొత్తంలో డబ్బులను సంపాదిస్తున్నారని గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. తక్షణమే ఆన్లైన్ పద్ధతి ద్వారా ఇసుక రవాణాను కొనసాగించాలని ఆన్లైన్తో ప్రభుత్వానికి ఆదాయం పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అలాగే వెంటనే అక్రమ ఇసుక సరఫరాను నిలిపివేయండి మండల ప్రజలు జిల్లా అధికారులను కోరారు.

అధికారుల పాత్రపై అనుమానాలు...

మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమ రవాణాను అడ్డుకోవడం లేదని, కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు కాపలాదారులుగా మారా? లేదా అధికార పార్టీ ఖద్దరు చొక్కా నాయకుల ఫోన్ ఒత్తిళ్లకు పని చేస్తున్నార అని మండల ప్రజలు బహిర్గతంగా ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు పలుమార్లు అక్రమ ఇసుక మాఫియా ను నిలిపివేయాలని పలుమార్లు ప్రెస్ మీట్లు పెట్టిన ఇంకా ఇసుక రవాణాకు అధికారులు చెక్ పెట్టలేకపోయారని. అలాగే ఇసుక రవాణా వాహనాలు పట్టుబడటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి-తెలంగాణలో ఇసుక అక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా వాగుల, నదుల నుండి రాత్రిపూట అక్రమ ఇసుక తరలింపు సరిహద్దు జిల్లాల్లో కూడా కొనసాగుతోందని, మైనింగ్ పోలీస్, రెవెన్యూ అధికారుల మౌనంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.కొన్ని సార్లు అధికారులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న జరిమానా లేదా సీజ్ చేసిన వాహనాలపై పెద్దగా చర్యలేకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకే విడిచిపెట్టడం పై కూడా ఆరోపణలు ఉన్నాయి. తక్షణమే అక్రమ ఇసుక మాఫియా ను అడ్డుకొని ఆన్లైన్ పద్ధతి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక మండల ప్రజలు ప్రభుత్వాధికారులను కోరుతున్నారు.

ఈ విషయంపై పెంట్లవెల్లి తాసిల్దార్ వివరణ కోరగాలి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఇసుక రవాణా జరుగుతున్న విషయం తన దృష్టికి రాలేదని, అలాంటి అక్రమ ఇసుక రవాణాపై వెంటనే చర్యలు చేపడతామని, ఎవరైనా ఇసుకను పొందాలి అంటే ప్రభుత్వం చెప్పిన విధంగా ఆన్లైన్ పర్మిషన్ల ద్వారా ఇసుకను పొందాలి అని ,ఆన్లైన్ పర్మిషన్లు లేకుండా ఎవరైనా మండల కేంద్రంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.